సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 16 | సంచిక: 247
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | శనివారం 06 సెప్టెంబర్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## కార్లపై రూ.1.45 లక్షల వరకు తగ్గింపు
### జీఎస్టీ తగ్గింపుతో టాటా సంస్థ కీలక నిర్ణయం



న్యూఢిల్లీ,సెప్టెంబర్5(సాక్ష్యం): ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా కీలక నిర్ణయం తీసుకుంది. జీఎస్టీ తగ్గింపుతో వచ్చిన లాభాన్ని కస్టమర్లకు బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తమ కార్ల ధరలను తగ్గించనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. కొత్త ధరలు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అమల్లోకి రానున్నట్లు వెల్లడించింది. గరిష్ఠంగా రూ.1.45 లక్షల వరకు తగ్గించనున్నట్లు అనౌన్స్ చేసింది.టాటా కంపెనీ వివరాల ప్రకారం, టాటా చిన్న కారు టియాగోపై రూ.75వేల తగ్గింపు ఉంటుంది. టిగోర్‌పై రూ.80 వేలు, ఆల్ట్రోజ్‌పై రూ.1.10 లక్షల తగ్గింపు

మిగతా 3 లో..

## బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

- కామారెడ్డి సభకు భారీగా ఏర్పాట్లు
- ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే మళ్లీ సీఎం
- తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్,సెప్టెంబర్5(సాక్ష్యం): బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు.

2 లో

## దేశంలో తొలి టెస్లా కారు విడుదల
### తొలికారు కొనుగోలు చేసిన మహారాష్ట్ర మంత్రి

ముంబై,సెప్టెంబర్5(సాక్ష్యం): భారత్‌లో ఇటీవల కార్యకలాపాలు ప్రారంభించిన విద్యుత్ కార్ల దిగ్గజం టెస్లా తాజాగా తొలి కారును డెలివరీ చేసింది. దేశంలో టెస్లాకు తొలి కస్టమర్‌గా మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ నిలిచారు. ముంబైలోని టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో సంస్థ ప్రతినిధులు మోడల్ వై కారు తాళాలను మంత్రికి అందజేశారు. ఈ షోరూమ్‌ను -టె-స్లా జులైలో

2 లో

## రాజధానికి రాయబరేలిలో హాల్ట్ కల్పించండి
### రైల్వే మంత్రికి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ,సెప్టెంబర్5(సాక్ష్యం): దిబ్రూఘర్ నుండి న్యూఢిల్లీ వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను రారుబరేలి జంక్షన్‌లో ఆపాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ కోరారు. ఈ అంశంపై రాహుల్‌గాంధీ రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌కి లేఖ రాసినట్లు- ఆయన

2 లో

## తెలంగాణ నిరుద్యోగులకు అలర్ట్..

- 118 పోస్టులకు మరో నోటిఫికేషన్ విడుదల!
- ప్రాసిక్యూషన్ సర్వీస్ విభాగంలో ఖాళీల భర్తీ

హైదరాబాద్,సెప్టెంబర్5(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలోని ప్రాసిక్యూషన్ సర్వీస్ (కేటగిరీ-6) విభాగంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ

2 లో



## ఘనగా నేషనల్ టీచర్ అవార్డుల ప్రదానం

- 45 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక
- అవార్డులు అందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రమేశ్
- ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పవిత్ర అవార్డు స్వీకరణ
- రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న టీచర్

న్యూఢిల్లీ,సెప్టెంబర్5(సాక్ష్యం): విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో అకుంటిత దీక్షను కనబరచిన ఉత్తమ ఉపాధ్యాయులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం (సెప్టెంబర్ 5) అవార్డులు అందించారు. దేశవ్యాప్తంగా మొత్తం 45 మంది ఉపాధ్యాయులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ ఉపాధ్యాయ అవార్డు (నేషనల్ టీచర్ అవార్డు 2025)లను ప్రదానం చేశారు. వినూత్న బోధనా పద్ధతులు, విద్యార్థుల వృద్ధికి అంకితభావం, క్లిష్ట పరిస్థితుల్లోనూ అభ్యాస

మిగతా 2 లో..

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సిబ్బందికి గత సీఎం మేలు చేస్తారని అందరూ ఆశించారని, కానీ సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నా పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లు గత ప్రభుత్వం చిత్రీకరించిందని విచారం వ్యక్తం చేశారు. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి అనే పోర్టల్‌ను తీసుకొచ్చారని, భూముల వివరాలు ప్రజలకు తెలియకూడదని వీఆర్‌వో, వీఆర్‌ఏ వ్యవస్థనే తొలగించారని పేర్కొన్నారు. వీఆర్‌వో, వీఆర్‌ఏ వ్యవస్థను తొలగించకపోతే గత ప్రభుత్వ పెద్దల దుర్మార్గాలు తెలుస్తాయని భావించారని, వారి దోపిడీకి అడ్డుగా ఉన్నారని వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించారని తెలిపారు. ఎన్నికల ముందు ఎవరిని పలకరించినా ధరణి సమస్యలు విన్నవించేవారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణిని బంగాళాఖాతంలో పడేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చామని, ధరణితో పట్టుకున్న దరిద్రాన్ని భూభారతితో తొలగించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. రెవెన్యూశాఖ కావాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడగలేదని ఆయన సమర్థత గుర్తించి ఇచ్చినట్లు సీఎం తెలిపారు.

# దోపిడీ కోసమే ధరణి





- వీఆర్‌వో, వీఆర్‌ఏల రద్దు వెనుక అతిపెద్ద కుట్ర
- ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే దుర్మార్గం
- భూభారతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సీఎం

హైదరాబాద్,సెప్టెంబర్5(సాక్ష్యం): ధరణి వివరాలు ప్రజలకు తెలియకూడదని గత ప్రభుత్వం వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించిందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే ధరణి తప్పులను భూభారతితో సరిచేశామని అన్నారు. లేకుంటే వారి దుర్మార్గాలు తెలిసేవి కావని అన్నారు. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి తీసుకొచ్చారు. వారి దోపిడీకి అడ్డుగా ఉన్నారని వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించారు. నిజానికి తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు. భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమన్న ఆయన.. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారన్నారు. గ్రామ పరిపాలన అధికారులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం చేతులమీదుగా జీపీవోలకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమంలో రెవెన్యూ సిబ్బంది ఉవ్వెత్తున

మిగతా 2 లో..

## భారత్, రష్యాలను కోల్పోయాం

- ఇప్పుడు 'చీకటి చైనా'కు దగ్గరయ్యాయి
- మూడు దేశాలు సుదీర్ఘకాలం వర్ధిల్లాలి
- డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,సెప్టెంబర్5(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్, రష్యాలను అమెరికా పూర్తిగా కోల్పోయిందని, ఆ దేశాలు ఇప్పుడు 'చీకటి చైనా'కు దగ్గరయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు."మనం భారత్, రష్యాలను చీకటి చైనాకు కోల్పోయినట్టు కనిపిస్తోంది.

మిగతా 2 లో..

## తెలంగాణలో ఎరువుల కొరత తీవ్రం

- యూరియా కోసం ఆందోళనలు
- ప్రభుత్వ తీరుపై పలువురు విమర్శలు



హైదరాబాద్,సెప్టెంబర్5(సాక్ష్యం): తెలంగాణలో రైతులు యూరియా కోసం ఆందోళనలు చేస్తున్నారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో యూరియా ఎరువుల కొరత తీవ్రంగా మారింది. రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి యూరియా కోసం

మిగతా 2 లో..

## రెండోసారి ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నా

- సంస్కరణ వల్లనే కేజ్రీవాల్ మూడోమారు సీఎం
- తానలాగే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నా
- గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు
- తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి
- ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి
- ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి
- గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్5(సాక్ష్యం): తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ-

మిగతా 2 లో..

## జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్‌లను తీసుకురాలేం

- ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం
- కేంద్ర అర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి
- జీఎస్టీ సంస్కరణలతో రూ.3,700 కోట్ల నష్టం
- ఎస్‌బిఐ నివేదికలో అంచనా



న్యూఢిల్లీ,సెప్టెంబర్5(సాక్ష్యం): మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు.తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు- తెలిపారు.

మిగతా 3 లో..

## సీఎం రేవంత్‌తో జర్మనీ ఫార్మా ప్రతినిధుల భేటీ
### మెడికల్ ఈక్విప్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు ఆసక్తి

హైదరాబాద్,సెప్టెంబర్5(సాక్ష్యం): జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్మనీకి చెందిన బెబిగ్ మెడికల్ సీఈవో జార్జ్ చాన్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలంగాణలో మెడికల్

మిగతా 2 లో..

## బీఆర్‌ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం

- ఏడాదన్నరగా తిరోగమన దిశలో పాలన
- కాళేశ్వరంపై విమర్శలతో గోదావరి జలాలు వృధా
- దెబ్బతిన్న రాష్ట్రప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు
- పనిపై దృష్టి పెట్టకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా?
- లంబన్ బీఆర్‌ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,సెప్టెంబర్5(సాక్ష్యం): బిఆర్‌ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం అని బిఆర్‌ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్ లో బిఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు. హైడ్రాతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఎన్నారైలు పెట్టుబడులు పెట్టడం లేదని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా

మిగతా 3 లో..

## నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

- ట్యాంక్‌బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు
- విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
- ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం
- ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు
- చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం
- ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు
- 71 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు

హైదరాబాద్,సెప్టెంబర్5(సాక్ష్యం): వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా

మిగతా 3 లో..

# సంపాదకీయం

## వ్యవసాయం సంస్కరణలు చేపట్టాలి

ఒక్కో రైతుది ఒక్కో బాధ..ఒక్కో గాధ.. కన్నీరు లేని రైతు కనిపించడు. ఏ పంట వేసినా కన్నీరు దిగమింగుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అంటే ఒక్కొక్కరూ ఒక్కో పంటతో మన నోట్లో ముద్ద దిగడానికి, మనం భూమ్మీద బతకడానికి ఆసరాగా నిలబడుతున్నారు. మనకు ఆక్సిజన్ ఎక్కిస్తున్నారు. కానీ వారు మాత్రం ఎలాంటి ఆసరా లేకుండా సత్తువ తగ్గి పోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని గుర్తించడం లేదు. మొన్నటి వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వారిని ఎప్పటికి ఆదుకుంటమో తెలియదు. అరకొర సాయంతో వారిని మోసం చేయడం చూస్తున్నాం. రైతులకు గట్టిగా నిలబడి ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహాలు పెరగాలి. బ్యాకులు ఇతోధికంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇకపోతే లక్షకోట్ల విలువైన వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ తాజాగా తెలిపారు. విదేశీ వస్తువుల కన్నా స్వదేశీ వస్తువులను వాడమని చెప్పారు. జిఎస్టీ సంస్కరణల గురించి గొప్పలు చెప్పటిన ప్రధాని మోడీ...మార్కెట్లో ఆషాడం సేల్ లాగా జిఎస్టీని తీసుకుని వచ్చారు. జిఎస్టీ పన్నుల మోత మోగించింది వారే. ఇప్పుడు తగ్గించి గొప్పలు చెప్పుకుంటున్నది వారే. నిజంగానే సంస్కరణలపై చిత్తశుద్ధివుంటే వ్యవసాయ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. మనదేశంలో పండే పంటలను తిందామని పిలుపు ఇవ్వాలి. కార్యాచరణ చేపట్టాలి. మన నేలలన్నీ నూనెలు పండిస్తున్నాయి. కానీ ఇక్కడ నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి నూనె గింజలు పండించినా ఆదుకునే దిక్కు లేకుండా పోతోంది. నూనెల దిగుమతి కోసం తగలేస్తున్న లక్షకోట్లు తక్కువేం కాదు. తలచుకుంటే ఈ దిగుమతులను ఆపలేని పనికాదు. కానీ మోడీ గత పదేళ్లుగా ఈ విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదన్నదే ప్రశ్న. దేశీయంగా నూనె పంటలను ప్రోత్సహించడం పెద్ద పనేం కాదు. ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ అలా చేయడానికి ప్రభుత్వాల వద్ద పథకాలు లేవు. ప్రోత్సహించా లన్న దమ్ము లేదు. అందుకే ఏ పంట వేసినా రైతులు అల్లకల్లోలం అవుతున్నారు. మొన్నటికి మొన్న మామడి రైతు, అంతకుముందు వరి, జొన్న, మొక్కజొన్న రైతులు నానా యాతన పడ్డారు. ఇప్పుడు ఉల్లిరైతుల వంతు కూడా వచ్చింది. రిటైల్‌గా మనమంతా కిలో 25 పెట్టి కొంటున్న ఉల్లి రైతులకు మాత్రం పది రూపాయలకు కూడా గిట్టుబాటు చేయడం లేదు. ఉల్లి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ధర భారీగా పతనమైంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఉల్లిని రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ధరకు ఇప్పటికే కొంత సరుకును కొనుగోలు చేసింది. అయితే, ఈ ధర తమకు ఏ మాత్రమూ గిట్టుబాటు– కాదని రైతులు చెప్తున్నారు. పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని, తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఏలా ఇదో ప్రహసనంగా మారుతోంది. ఇటీవల వరకు వర్షాలు కురవడంతో పంట పాడవుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఉల్లిని దాచుకోవడానికి, అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వర్షాలు తెరపివ్వడంతో వెంటనే విక్రయించుకుంటున్నారు. మళ్లీ వర్షాలు పడితే ఉల్లి కుళ్లిపోతుందనే భయం వారిని వెంటాడుతుండడంతో కోతలపై దృష్టి పెట్టారు. ఉల్లి రైతుల కష్టాలు, నష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. సెప్టెంబర్ నెల మొత్తం ఈ సంస్థ ద్వారానే ఉల్లిని అదే ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఎకరాకు 70 క్వింటాళ్ల ఉల్లి దిగుబడి వస్తోంది. క్వింటాలు రూ.1,200 లెక్కన కొంటే రైతుకు రూ.84 వేలు మాత్రమే లభిస్తుంది. ఎకరా ఒక్కంటికీ రూ.66 వేల నష్టం వస్తోంది. తమకు గిట్టుబాటు– ధర కల్పించాలని కోరుతున్నారు. సెప్టెంబర్ మధ్యలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ఆపేసినా, అక్టోబర్‌లో కొనుగోలు చేయకపోయినా రైతుకు నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు నిర్ణయం ఆలస్యం కావడంతో కొందరు రైతులు అప్పటికే తమ పంటను మరింత తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చింది. మెత్తబడిన, తడిసిన, కుళ్లిన ఉల్లిని వేరు చేసి తేవాలని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్తున్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఇ–పాస్ రిసిప్ట్ ఇస్తే సరుకును తీసుకొని రశీదు ఇస్తున్నారు. వారం రోజుల్లో డబ్బులు జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు. సకాలంలో ప్రభుత్వం డబ్బులు జమ చేయకపోతే ధాన్యం బకాయిలులాగ ఉల్లి బకాయిలూ మిగిలిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో ఉంది.సుంకాలు తగ్గించి ఎగుమతులు పెంచాలి. కనీసం రూ.3 వేలకు ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుకుంటున్నారు. ఇకపోతే నూనెల దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారకాన్ని మిగిల్చవచ్చు. ఈ డబ్బును రైతులకు కేటాయిస్తే వారు బ్రహ్మాండగా అన్ని నూనె గింజలను పండించగలను మన భూముఉల కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. నూనె గింజల పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలి. కేవలం పామాయిల్‌పై కాకుండా నువ్వులు, వేరుశనగ పంటలు పండించగి గానుగ నూనెలను ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. యూరియా వంటి రసాయన ఎరువులకు చెక్ పెట్టాలి. సేంద్రియ వ్యవసాయంతో దేశాన్ని ఆరోగ్యకరంగా నిలపాలి. మన పంటలు మనం తిందామన్న నినాదం రావాలి. అప్పుడు రైతులకు,ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ఇకపోతే అమెరికా పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లో ను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. ఎపి రాష్ట్రంలో జరుగుతున్న రూ.25,000 నుండి రూ.30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు– ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు– తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30–40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు. అతి పెద్ద దేశమైన చైనా మాదిరిగా ఎదిరించే శక్తి, పన్నులకు ప్రతిగా పన్నులు వేసే ధైర్యం మన ప్రభుత్వానికి లేదు. ఆక్వా ఉత్పత్తులకు దేశీయంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ, ఆక్వా రంగ రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. కష్టాలతో అనేక సమస్యలను ఎదుర్కొంటూ పండిస్తున్న రైతులకు ఏటా దెబ్బమీద దెబ్బ పడుతున్నా పరిష్కార దిశగా చర్యలు కానరావడం లేదు.

## సీఎం రేవంత్‌తో జర్మనీ ఫార్మా ప్రతినిధుల భేటీ

మొదటిపేజీ తరువాయి..



ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్ ను ప్రారంభించడానికి ఆసక్తి చూపుతున్నట్లు జర్మన్ కంపెనీ తెలిపింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు– చేసేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ తెలిపారు..అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబంధించి అధ్యయనం చేసి రిపోర్టు అందించాలని అధికారులకు సిఎం ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్ తో పాటు–, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు– చేయాలని కంపెనీ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# భారత్, రష్యాలను కోల్పోయాం

మొదటిపేజీ తరువాయి..

ఆ మూడు దేశాలు కలిసికట్టుగా సుదీర్ఘకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నా" అంటూ ట్రంప్ తన పోస్ట్‌లో వ్యంగ్యంగా రాసుకొచ్చారు. ఈ వారం ప్రారంభంలో చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సదస్సు నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆతిథ్యం ఇచ్చారు. ఈ ముగ్గురు నేతలు ఇంధనం, భద్రత వంటి పలు కీలక రంగాల్లో సహకారంపై చర్చించారు. ఉక్రెయిన్ యుద్ధం, అంతర్జాతీయ వాణిజ్యం వంటి అంశాల్లో ఈ మూడు దేశాలు అమెరికాతో విభేదిస్తున్న విషయం తెలిసిందే. ఢిల్లీ, మాస్కో, బీజింగ్‌ల మధ్య బలపడుతున్న బంధాన్ని ట్రంప్ ఇంత బహిరంగంగా అంగీకరించడం ఇదే తొలిసారి. దశాబ్దాలుగా చైనా ప్రభావాన్ని అడ్డుకోవడానికి భారత్‌ను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా అమెరికా చూస్తోంది. రిపబ్లికన్లు, డెమొక్రాట్లు అనే తేడా లేకుండా అన్ని అమెరికా ప్రభుత్వాలు న్యూఢిల్లీతో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చాయి. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత ఆయన నిర్ణయాలతో పరిస్థితి సమూలంగా మారిపోయింది.

# ఘనగా నేషనల్ టీచర్ అవార్డుల ప్రదానం

మొదటిపేజీ తరువాయి..

విజయాలను పెంపొందడం, స్ఫూర్తిదాయకమైన బోధన వంటి విషయాల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఈ వార్షిక అవార్డు ప్రదానోత్సవంలో గుర్తింపు దక్కింది. అవార్డు గ్రహీతలలో ఆంధ్రప్రదేశ్‌లోని మైలవరంకి చెందిన డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో తెలుగు అధ్యాపకుడిగా ఉన్న ఎం. దేవానంద కుమార్ కూడా ఉన్నారు. వినూత్న బోధనా పద్ధతులకు గాను ఆయన అవార్డు అందుకున్నారు . తాళ్లపత్ర గ్రంథాలను సృష్టించడం, %బామీ% కోసం విద్యా వీడియోలను రూపొందించడం, విద్యకు ఆయన చేసిన కృషికిగానూ ఈ అవార్డు దక్కింది. ఇక అరుణాచల్ ప్రదేశ్‌లోని రాజీవ్ గాంధీ సెంట్రల్ యూనివర్సిటీలో సైకాలజీ ఫ్యాకల్టీ అయిన ప్రోశాంతో క్ర సాహా..14 ఏళ్లకుపైగా ఫోరెన్సిక్ సైకాలజీ, న్యూరోసైకాలజీలో ఆయన నైపుణ్యాలకుగాను అవార్డు అందుకున్నారు

# దోపిడీ కోసమే ధరణి

మొదటిపేజీ తరువాయి..



పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర సాధనలో రెవెన్యూశాఖ సిబ్బంది కీలకపాత్ర పోషించారని చెప్పారు. ఉద్యమంలో పాల్గొన్న సిబ్బందికి గత సీఎం మేలు చేస్తారని అందరూ ఆశించారని, కానీ ఆరోపణలు తట్టుకోలేక సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లు గత ప్రభుత్వం చిత్రీకరించిందన్నారు. రెవెన్యూశాఖ కావాలని పొంగులేటి అడగలేదు. వారి సమర్థత గుర్తించి ఇచ్చాం. ధరణితో పట్టు–కున్న దరిద్రాన్ని.. భూభారతితో తొలగించే ప్రయత్నం చేశాం. ప్రజలకు రెవెన్యూ అధికారుల వల్ల సమస్యలు రాలేదు. ధరణి వల్లే సమస్యలు వచ్చాయి. ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే జీపీవోలు అందుబాటులో ఉండాలి. సాదాబైనామాల సమస్యలను అధికారులు పరిష్కరించాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏ చిన్న లోపం లేకుండా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా భూభారతి చట్టం తయారుచేశామని తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పేదవాడి భూములకు భరోసా ఇచ్చేలా ఈ చట్టాన్ని రూపొందించామన్నారు. ధరణి ద్వారా ఏర్పడిన సమస్యలను గత ప్రభుత్వం పరిష్కరించలేదు. భూ భారతి చట్టం చేసే సమయంలో సీఎం నిద్రలేని రాత్రులు గడిపారు. మా ప్రభుత్వంలో అధికారులే ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరించారు. ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సమస్యలు పరిష్కరించాం. చెప్పిన మాట వినలేదని గత ప్రభుత్వాధినేత గ్రామ రెవెన్యూ వ్యవస్థను రోడ్డున పడేశారు. కానీ, ప్రజాప్రభుత్వం మాత్రం గ్రామాల్లో రెవెన్యూ అధికారుల నియామకానికి శ్రీకారం చుట్టింది. డిసెంబర్ చివరిలో భూభారతి వెబ్‌సైట్‌లోని రికార్డులను ప్రింట్ తీసి ప్రదర్శిస్తాంఅని పొంగులేటి తెలిపారు.

# రెండోసారి ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నా

మొదటిపేజీ తరువాయి..

మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ– పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ–లు పెట్టు–కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు.

గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ–చర్లు బాగా పని చేస్తే నేనూ భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ–చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ–చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు.

చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టు–కుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టు–కున్నట్లు– తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు– చెప్పారు. కొంత




సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు– సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు– చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు– చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు– పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్బంద విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల

రెండోసారి సీఎం అవ్వాలనుకుంటు–న్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటికి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ–చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు– స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీ–చర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు.

ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ–చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు– పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.

## బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

మొదటిపేజీ తరువాయి..

కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు.బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## దేశంలో తొలి టెస్లా కారు విడుదల

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించింది. టెస్లా కారును డెలివరీ తీసుకున్న సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది వ్యక్తిగత అవసరాల కోసం చేసిన కొనుగోలు కాదని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న పర్యావరణహిత లక్ష్యాలకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. విద్యుత్ వాహన వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు తాను స్వయంగా కారును డెలివరీ తీసుకున్నట్టు– తెలిపారు. పర్యావరణహిత సుస్థిర రవాణా వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు ఈ కారును తన మనవడికి బహుమతిగా ఇవ్వనున్నట్టు– తెలిపారు. రాబోయే పదేళ్లల్లో విద్యుత్ వాహన వినియోగం భారీ స్థాయిలో పెంచాలన్నది మహారాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు ప్రకటించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో దాదాపు 5 వేల వరకూ ఈ–బస్సులు ఉన్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఇక టెస్లా మోడల్ వై కారుకు సంబంధించి రెండు వేరియంట్స్ అందుబాటులో ఉన్నాయి. 60కేడబ్ల్యూహెచ్ ఎల్ఎఫ్‌పీ బ్యాటరీతో కూడిన రియర్ వీల్ డ్రైవ్ వేరియంట్‌ను ఒక్కసారి చార్జ్ చేస్తే గరిష్ఠంగా 500 కిలోమీటర్ల వరకూ ప్రయాణించవచ్చు. మరింత శక్తిమంతమైన బ్యాటరీ కలిగిన లాంగ్ రేంజ్ రియర్ వీల్ డ్రైవ్ వేరియంట్‌తో సింగిల్ చార్జ్‌కు గరిష్ఠంగా 622 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. ఇక –టె–స్లా త్వరలో ఢిల్లీలో మరో షోరూమ్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.

## రాజధానికి రాయబరేలిలో హాల్ట్ కల్పించండి

మొదటిపేజీ తరువాయి..

సన్నిహితుడు, అమేథీ ఎంపి కిషోరి లాల్ శర్మ శుక్రవారం ధృవీకరించారు. రైళ్లు రారుబరేలి జంక్షన్‌లో ఆగేలా ఏర్పాటు– చేయాలనే ప్రజల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన రైల్వే మంత్రిని కోరారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ రారుబరేలి మీదుగా వెళుతుందని, కానీ జంక్షన్‌లో ఆగడం లేదని అన్నారు. తమ ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు, ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లేందుకు వీలుగా రారుబరేలీ స్టేషన్‌లో ఆగాలని తన నియోజకవర్గం ప్రజలు చాలా కాలంగా కోరుతున్నట్లు– తెలిపారు. ఈ డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, ఆమోదించడం ద్వారా తన నియోజకవర్గ ప్రజల ప్రయాణం సులభతరం అవుతుందని అన్నారు.

## తెలంగాణ నిరుద్యోగులకు అలర్ట్..

మొదటిపేజీ తరువాయి..

స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రకటన కింద మొత్తం 118 పోస్టులను భర్తీ చేయనుంది. ఆసక్తి కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు సెప్టెంబర్ 12 ఉదయం 8గంటల నుంచి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర వివరాలు ఈ కింద చెక్ చేసుకోవచ్చు.. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏదైనా బాచిలర్ డిగ్రీతో పాటు %బాదీ/దీూ% లా డిగ్రీ కలిగి ఉండాలి. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని క్రిమినల్ కోర్టుల్లో కనీసం 3 ఏళ్ల పాటు ప్రాక్టీసింగ్ అడ్వకేట్‌గా అనుభవం ఉండాలి. అంతేకాకుండా ఈ ప్రకటన విడుదలైన తేదీ నాటికి ప్రాక్టీసింగ్ అడ్వకేట్‌గా కొనసాగుతూ ఉండాలని టీఎస్ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ వీవీ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారుల వయోపరిమితి 01 జూలై 2025 నాటికి 34 సంవత్సరాలకు మించకూడదు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా ఐదేళ్లు, మాజీ సైనికులు, ఎన్‌సీసీ ఇన్‌స్ట్రక్టర్స్ అభ్యర్థులకు మూడేళ్లు, దివ్యాంగ అభ్యర్థులకు పదేళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలున్న వారు ఆన్‌లైన్ విధానంలో అక్టోబర్ 5, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులు సెప్టెంబర్ 12, 2025 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. రాతపరీక్ష ద్వారా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.54,220 నుంచి రూ.1,33,630 వరకు జీతంగా చెల్లిస్తారు.

## తెలంగాణలో ఎరువుల కొరత తీవ్రం

మొదటిపేజీ తరువాయి..

పడిగాపులు పడుతున్నారు. కొరతపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వివిధ జిల్లాల్లో ప్రదర్శనలు చేపడుతున్నారు. వివిధ జిల్లాల్లో రైతులు యూరియా కొరతపై ఆందోళనలు చేపట్టారు. సిద్దిపేట్‌లో రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంప్ ఆఫీసును ముట్టడించారు. వరంగల్‌లో రైతులు జాతీయ రహదారిని బ్లాక్ చేసి, వంట వార్పు నిర్వహించారు. నాగర్‌కర్నూల్, కరీంనగర్, హుజురాబాద్ వంటి ప్రాంతాల్లో కూడా రైతులు రోడ్లపై పడుకుని, క్యూలలో చెప్పులు పెట్టి స్థానాలు రిజర్వ్ చేసుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో కొన్ని చోట్ల ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పోలీసులు కొన్ని చోట్ల రైతులను కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తోంది.

### ఖేల్ ఇండియా పోటీలు నిర్వహించాలి: వాకాటి శ్రీహరి

న్యూఢిల్లీ,సెప్టెంబర్5(సాక్ష్యం): తెలంగాణలో 'ఖేలో ఇండియా గేమ్స్' నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియను కోరినట్లు- మంత్రి వాకాటి శ్రీహరి తెలిపారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని కోరినట్లు- చెప్పారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్‌కి ఆర్థికంగా సహాయం చేయాలని తెలిపారు.

## కల్వకుంట్లది కుటుంబ ఆస్తుల తగాదా

### తెలంగాణ వనరులను దోచుకున్నారు
### పంపకాల తగాదతోనే తాజా పరిస్థితులు
### మాజీమంత్రి కడియం శ్రీహరి ఆరోపణ

జనగామ,సెప్టెంబర్5(సాక్ష్యం): కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న గొడవలు ఆస్తికి సంబంధించినవే నని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాట్ కామెంట్స్ చేశారు. శుక్రవారం జనగామ జిల్లాలోని లింగాల గణపురం మండలం నవాబుపేట రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేశారు. అనంతరం కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడారు. పదేళ్ల అధికారంలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ వనరులను దోచుకుందని విమర్శించారు. ధరణిని అడ్డుపెట్టుకొని వేల ఎకరాల భూములను కబ్జా చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని కేసీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలను సంపాదించిందని ఆక్షేపించారు. వేల ఎకరాల భూములను, వేలకోట్ల రూపాయలను పంచుకునే క్రమంలో కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని కడియం శ్రీహరి చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబ గొడవలతో తెలంగాణ ప్రజలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా సంబంధం లేదని క్లారిటీ- ఇచ్చారు. తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడానికి ప్రధాన కారణం కేసీఆర్ బిడ్డ లిక్కర్ కేసులో ఇన్వాల్వ్ అయినందుకేనని షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత లిక్కర్ కేసులో విచారణను ఎదుర్కోవడం అనేక రోజులు జైల్లో ఉండటం సరైన పద్ధతి కాదని తాను బయటకు వచ్చానని చెప్పుకొచ్చారు. అవినీతి డబ్బులను పంచుకోవడంలో వారి మధ్య జరిగిన గొడవే తప్పా.. మరి ఇంకా ఏం లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు.

## కార్లపై రూ.1.45 లక్షల వరకు తగ్గింపు

మొదటిపేజీ తరువాయి..

ఉండనుంది. కాంపాక్ట్ ఎస్‌యూవీ పంచ్‌పై రూ.85వేలు, నెక్సాన్‌పై రూ.1.55 లక్షల తగ్గింపు ఉంటుంది. మిడ్ సైజ్ మోడల్ కర్వ్‌పై రూ.65వేలు తగ్గించనుంది. వీటిలో ఎస్‌యూవీలు హారియర్‌పై రూ.1.40 లక్షలు, సఫారీపై రూ.1.45 లక్షల తగ్గింపు ఉండనుంది. అయితే తాము కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సంస్కరణలను పూర్తిగా గౌరవిస్తున్నామని టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాల మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ చంద్ర తెలిపారు. జీఎస్టీ తగ్గింపుతో వచ్చిన లాభాన్ని ఎటువంటి కోత లేకుండా వినియోగదారులకు పూర్తిగా అందజేస్తున్నామని చెప్పారు. సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వచ్చే ప్యాసింజర్ వాహనాలపై జీఎస్టీ తగ్గింపు వల్ల వ్యక్తిగత రవాణా సౌకర్యాలు మరింత చౌకగా ఉంటాయని అన్నారు. సులభంగా లభిస్తాయని పేర్కొన్నారు.. ఈ నిర్ణయం కొత్త కస్టమర్లకు ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపారు. మరోవైపు, జీఎస్టీ శ్లాబుల మార్పులతో చిన్నకార్లకు డిమాండ్ గణనీయంగా పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో 4 మీటర్ల కంటే తక్కువ పొడవున్న కార్లపై పన్ను భారం 10శాతం తగ్గనుంది. ఇప్పటికే ప్రభుత్వం ఆదాయపు పన్నులో రూ.12 లక్షల వరకు ఉపశమనం ఇవ్వడం, వడ్డీరేట్లు తగ్గడంతో ఆటోమొబైల్ రంగం పుంజుకోవడానికి అనువైన పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు జీఎస్టీ కోత ఈ జోరును మరింత పెంచనుంది. 1500 సీసీలోపు



ఉన్న డీజిల్, డీజిల్ హైబ్రిడ్ కార్లు, 1200 సీసీలోపు పెట్రోల్, పెట్రోల్ హైబ్రిడ్, సీఎన్జీ, ఎల్పీజీ కార్లకు కొత్త పన్ను శ్లాబ్ ప్రకారం సెస్సు కాకుండా 18శాతం ట్యాక్స్ పడనుంది. ఉదాహరణకు టాటా ఆల్ట్రోజ్, మారుతీ సుజుకీ, హ్యుందాయ్ ఐ10, ఐ20, రెనో క్విడ్ వంటి వాహనాల ధరలు తగ్గనున్నాయి. గతంలో ఈ వాహనాలపై 28శాతం పన్ను, ఇంధనం, ఇంజిన్ సామర్థ్యాన్ని బట్టి 1-3శాతం సెస్సు విధించేవారు.

## ఎగువనుంచి ఆగిన వరదనీరు

నిజామాబాద్,సెప్టెంబర్5(సాక్ష్యం): నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు శుక్రవారం మూసివేసినట్లు- ప్రాజెక్టు ఎస్ఇ జగదీశ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు ఎగువ నుంచి 70,188 వేల క్యూసెక్కుల వరద రావడంతో 9 గేట్ల ద్వారా 24 వేల 950 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలామని తెలిపారు. ఉదయం 11 గంటలకు గేట్లను మూసివేసి మిగతా కాలువల ద్వారా నీటి సరఫరా కొనసాగించామని అన్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1,091.00 అడుగులు, 80.50 టీఎంసీలు కాగా శుక్రవారం సాయంత్రానికి 1,090.10 అడుగులు 77.289 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఎఇఇ అక్షర్ తెలిపారు. వరద కెనాల్‌కు 18 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు- డిఇ గణేశ్ తెలిపారు. కాకతీయ కాలువకు 4,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ రెండు కెనాల్స్ ద్వారా నీటిని విడుదల చేయడంతో జలవిద్యుత్ కేంద్రంలోని 4 టర్బయిన్ల ద్వారా 36.45 మెగావాట్ల కరెంటు- ఉత్పత్తి చేశామని విద్యుత్ ఉత్పత్తి ఉపకేంద్రం డిఇ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 19.5486 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అయిందని తెలిపారు. తాగునీటి అవసరాలకు మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 666 క్యూసెక్కుల నీరు విడుదలవుతోందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.


**డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్**

Deccan Healthcare Limited StayWoW

CIN L72200TG1996PLCO24351

రిజిష్టర్డ్ కార్యాలయం: 6-3-347/17/5/A/బ్యాక్ పొజిషన్, ద్వారకాపురి కాలనీ, హైదరాబాద్-500082

TG: Tel: 040-47096427 ఇమెయిల్: cs@deccanhealthcare.co.in • వెబ్‌సైట్: ww.deccanhealthcare.co.in

**29వ వార్షిక సాధారణ సమావేశం ఇ-ఓటింగ్ మరియు బుక్ క్లోజర్ సమాచారం యొక్క నోటీసు**

ప్రియమైన సభ్యులకు,

1. కంపెనీ యొక్క **29వ వార్షిక సాధారణ సమావేశం ("29వ AGM"**) మంగళవారం, 30 సెప్టెంబర్ 2025న మధ్యాహ్నం 02:30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ("VC") / ఇతర ఆడియో విజువల్ మీన్స్ ("OAVM") ద్వారా నిర్వహించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించే నిబంధనలకు అనుగుణంగా సదుపాయం మరియు దాని క్రింద రూపొందించబడిన నియమాలు మరియు సెబీ (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 తో చదవబడిన కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సర్క్యులర్‌లు మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా , వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహణకు అనుగుణంగా జారీ చేయబడింది.
2. 29వ AGM యొక్క నోటీసు మరియు 2024-25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదిక 31 మార్చి 2025తో ముగిసిన సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక నివేదికలతో సహా ("వార్షిక నివేదిక") 06 సెప్టెంబర్ 2025న కేవలం ఆ సభ్యులందరికీ ఇమెయిల్ ద్వారా పంపబడింది, వీరి ఇమెయిల్ చిరునామాలు కంపెనీతో లేదా వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో ("డిపాజిటరీ") నమోదు చేయబడ్డాయి.
3. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా లేదా AGMలో ఓటు వేయడానికి షేర్‌హోల్డర్‌ల అర్హతను నిర్ణయించడానికి కటాఫ్ తేదీ 19 సెప్టెంబర్ 2025.
4. రిమోట్ ఇ-ఓటింగ్ శనివారం, 27 సెప్టెంబర్ 2025, 09:00 గంIIల నుండి సోమవారం, 29 సెప్టెంబర్ 2025 సాII 05:00 వరకు నిర్వహించబడుతుంది. రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ ఇ-ఓటింగ్ ఏజెన్సీ (NSDL) ఆ తర్వాత ఓటు వేయడం ద్వారా నిలిపివేయబడుతుంది.
5. సంస్థ యొక్క సభ్యుల నమోదు మరియు షేర్ బదిలీ పుస్తకాలు 22 సెప్టెంబర్ 2025 నుండి 30 సెప్టెంబర్ 2025 వరకు మూసివేయబడతాయి.
6. M/s M. R. భాటియా & కో., ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీలు 29వ AGMలో నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ నిర్వహించడానికి స్క్రూటినైజర్‌గా నియమించబడ్డారు,
7. ఇ-ఓటింగ్ మరియు AGMలో పాల్గొనడానికి సంబంధించిన సూచనలు AGM నోటీసులో అందించబడ్డాయి. AGM యొక్క నోటీసు మరియు వార్షిక నివేదిక కంపెనీ వెబ్‌సైట్ అంటే www.deccanhealthcare.co.in మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అంటే BSE లిమిటెడ్: www.bseindia.comలో కూడా అందుబాటులో ఉంటుంది.
8. ఏవైనా సందేహాలు ఉంటే, మీరు www.evoting.nsdl.com యొక్క డౌన్‌లోడ్ విభాగంలో అందుబాటులో ఉన్న షేర్‌హోల్డర్‌ల కోసం తరచుగా అడిగే ప్రశ్నలు (FAQలు) మరియు షేర్‌హోల్డర్‌ల కోసం ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ని చూడవచ్చు లేదా 022-4886 7000కు కాల్ చేయవచ్చు లేదా evoting@nsdl.co.inలో అభ్యర్థనను పంపండి.


**సభ్యులు AGM నోటీసును మరియు ప్రత్యేకించి, AGMలో చేరడానికి సూచనలు, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసే విధానాన్ని జాగ్రత్తగా చదవవలసిందిగా కోరడం జరిగింది.**

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఆర్డర్ ద్వారా
**డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్, కొరకు**

స్థలం: హైదరాబాద్
తేదీ : 04 సెప్టెంబర్, 2025

సం/- **రోంక్ దర్జీ** - కంపెనీ సెక్రటరీ & కంప్లయన్స్ ఆఫీసర్


## బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం



మొదటిపేజీ తరువాయి..

మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనలో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే కాడికి తెచ్చాం. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపుల్లో కూడా ఏ రాష్ట్రం లేదు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కేసీఆర్ అందించారు. మ్యానిఫెస్టోలో పెట్టకోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్ల ద్వారా నీళ్లియ్యకపోతే ఓట్లు- అడగను అని చెప్పిన గొప్ప నాయకుడు. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంట్- కట్ ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటు-ను అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ ప్రతీ ఉదయం విద్యుత్‌పై సమీక్ష చేసి, పవర్ కొనుగోలు -ట్రైమ్స్‌ని చూసేవారు. తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవారు. అంకితభావంతో పనిచేసేవారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం కూడా మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని చేపట్టింది. పదేండ్లయినా కూడా భారతదేశంలో 'హర్ ఘర్ జల్' పూర్తికాలేదు. కానీ తెలంగాణలో మూడేండ్లలోనే మిషన్ భగీరథను పూర్తి చేసుకున్నాం. వ్యవసాయానికి సాగునీరు, తాగునీరు అందుతున్నాయి. మిషన్ కాకతీయ ద్వారా మూడేండ్లలో దాదాపు 30 వేల చెరువులను పునరుద్ధరించాం. ఈ కార్యక్రమం మొత్తం దేశం దృష్టిని ఆకర్షించింది. దీనిని ఆదర్శం తీసుకుని అమృత సరోవర్ కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్రం.. అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి అధికారులను పంపించింది. రైతుల కోసం దేశంలోనే నేరుగా నగదు బదిలీ చేసిన ఒకే ఒక కార్యక్రమం రైతుబంధు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 7.7 శాతం గ్రీన్ కవరేజ్ పెంచి ఇండియాలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. అదేవిధంగా ఆర్థోగ్య తెలంగాణగా తీర్చిదిద్దారు. ఎన్నికల ముందు ఒకాయన కేసీఆర్ 24 గంటలు కరెంట్- ఇవ్వలేదని, నేను 48 గంటల కరెంట్- ఇస్తా అని చెప్పిండు. కేసీఆర్ కల్యాణ లక్ష్మి కింద రూ.లక్ష ఇస్తున్నారు కదా, మేము తులం బంగారంతో పాటు- రూ.లక్ష ఇస్తామన్నారు.ఆంధ్రాలో ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేది అని అన్నారు. ఇప్పుడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రలో పది ఎకరాలు కొనవచ్చు. ఇప్పుడు రూ.10 లక్షలు తక్కువకు అమ్ముదామంటే ఎవరూ కొనేవాళ్లు లేకుండా పోయింది. కాళేశ్వరం మోటర్లను మిడ్ మానేరు నుంచి ఆపరేట్ చేస్తాం. 37 లక్షల ఎకరాల ఆయకట్టు-కు నీళ్లు వస్తాయి. సాధారణ వర్షపాతం ఉన్న సంవత్సరంలో ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసుకుంటే అక్కడినుంచి నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. . ఎక్కడ వర్షపాతం లేకున్నా మేడిగడ్డ వద్ద నీళ్లు ఉంటాయి. 37 లక్షల ఎకరాలకు సాగునీరు, 60 శాతం తెలంగాణకు తాగునీరు పరిశ్రమలకు 60 టీ-ఎంసీలు ఇవ్వొచ్చు. కాళేశ్వరంలో 141 టీ-ఎంసీల నీటి నిల్వ సామర్థం ఉంది. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్తానని రేవంత్ రెడ్డి అన్నాడు.

## నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాం బండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్దంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. నిమజ్జనం సమయం లో కరెంట్ పోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ



పకడ్బందీ చర్యలు చేపట్టింది. 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాల వెంట ఒక విద్యుత్ శాఖ అధికారి ఉండనున్నారు. వినాయక నిమజ్జనం పోలీసులకు ఛాలెంజింగ్ అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ చాలా కీలకమని, అందుకే నెల ముందు నుంచే ఏర్పాట్లు- చేసినట్టు చెప్పారు. ఆర్అండ్‌బీ, సమాచారశాఖ, జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, రవాణా, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం ప్రారంభమై.. మధ్యాహ్నం 2గంటలకు పూర్తయ్యే అవకాశముంది. నిమజ్జన కార్యక్రమంలో సుమారు 10లక్షల మంది పాల్గొంటారని అంచనా. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు- చేశాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించు కోవాలని సీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల కోసం నెల రోజుల ముందునుంచే రూట్ సర్వే చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచనలు ముందుగానే చేశామని తెలిపారు. విగ్రహాలు అమ్మే దూల్ పేట్ లాంటి ప్రాంతాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు- చెప్పారు.

ఈ సారి వినాయక నిమజ్జనాలకు పది వేల పైగా టస్కర్ వాహనాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పది లక్షల మంది భక్తులు నిమజ్జనంలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. శనివార ఉదయం ఆరు గంటలకు బడా గణేష్ శోభాయాత్ర స్టార్ట్ అవుతుందని తెలిపారు. నాలుగో నెంబర్ క్రేన్ వద్ద 12 గంటల వరకు నిమజ్జనం పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. బడా గణేష్ నిమజ్జనం చూడటానికి వచ్చేవారు వ్యక్తిగత వాహనాలు కాకుండా ప్రజా రవాణా వినియోగించాలని కోరారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల కోసం ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్కే భవన్, ఖైరతాబాద్ ఃఃఃూ స్టేషన్ తదితర ప్రాంతాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు.వినాయక విగ్రహాలు వచ్చే రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని.. భక్తులు, వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్ బండ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తుందని తెలిపారు. ఆయా రూట్లో జనరల్ ట్రాఫిక్ అనుమతి ఉండదని చెప్పారు. ఇక సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యాటీ-÷-న, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ నుంచి ట్యాంక్ బండ్ కు చేరుకుంటాయని చెప్పారు. టోలిచౌకీ, మెహిదీపట్నం నుంచి వచ్చేవి ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ చేరుకుంటాయని అన్నారు. టప్పచబుత్ర, ఆసిఫ్ నగర్ నుంచి వచ్చే విగ్రహాలకు ఎంజే మార్కెట్లోకి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నట్లు- తెలిపారు సీపీ జోయల్ డేవిస్. సౌత్ ఈస్ట్ జోన్ కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్ గూడ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు మళ్లింపులు ఉంటాయని తెపారు. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, దరుశిఫా ప్రాంతాలలో ట్రాఫిక్ ను మళ్లించనున్నట్లు- చెప్పారు. ఇదిలావుంటే శుక్రవారం కూడా ఖైరతాబాద్ వద్ద భక్తుల రద్దీ కొనసాగింది. మహాగణపతి దర్శనం నిలిపివేసినప్పటికీ శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో గణనాథుడిని దూరం నుంచి చూసేందుకు నిర్వాహకులు అనుమతిస్తున్నారు. మరోవైపు శనివారం మహాగణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 71ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టు-కుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ మహా గణపతి శనివారం గంగమ్మ ఒడికి చేరనున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఖైరతాబాద్ వినాయకుడ్ని దర్శించుకున్నారు. బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా.. నష్టాలు వచ్చినా అన్నింటిని భరించుకుంటూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్సవాలను నిర్వహించినందుకు ఉత్సవ కమిటీ-లోని ప్రతీ ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను నిర్వహించుకున్నాం. మహా గణపతి నిమజ్జనానికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశాము. మత సామరస్యానికి హైదరాబాద్ నగరం గొప్ప ఉదాహరణ. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు తెలంగాణకి మంచి పేరు తెచ్చి పెట్టాయని అన్నారు.

## జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్‌లను తీసుకురాలేం

ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు. వస్తు సేవల పన్ను జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రభుత్వం రూ.3,700 కోట్ల ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ తాజా నివేదికలో తెలిపింది. జీఎస్టీ రేట్ల సవరణల వార్షిక ప్రభావాన్ని ప్రభుత్వం రూ.48 వేల కోట్లుగా అంచనా వేసినట్లు- రిపోర్ట్‌లో పేర్కొంది. వినియోగం, వృద్ధి పెరగడంతో నష్టం రూ.3,700 కోట్లకు పరిమితమవుతుందని, ఇది ఆర్థిక లోటుపై ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. ఈనెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం తీసుకొచ్చారు. జీఎస్టీలో 12, 28 శాతం విభాగాలు తొలగించారు. విలాస వస్తువులపై 40 శాతం పన్ను విధించాలని నిర్ణయించారు.

జీఎస్టీ రేట్ల సవరణలతో బ్యాంకింగ్ రంగానికి వ్యయం తగ్గి, సానుకూల ప్రభావం ఉంటుందని రిపోర్ట్ పేర్కొంది.


**బహిరంగ ప్రకటన**

న్యాయపరమైన అభిప్రాయము కొరకు శ్రీ విశాంత్ దువ్వూర్, తండ్రి: నరసింహ్మా రెడ్డి, **హైదరాబాద్ జిల్లాలోని, అశోక్ నగర్‌లో గల, ఇంటి నెం. 1-10-11/1పై నిర్మించిన గోకుల్ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నెం. 502 (మున్సిపల్ ఇంటి నెం. 1-10-11/1/502), యొక్క** మొత్తం విస్తీర్ణం 960 చదరపు అడుగులు మరియు దీని యొక్క సరిహద్దులు: తూర్పున లిఫ్ట్ & మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాట్ నెం. 503, దక్షిణంలో: ఫ్లాట్ నెం. 501, కలదాన్ని **శ్రీమతి కాలువ సరస్వతి నుండి కొనుగోలు చేయుటకు ఋణం పొందుటకు,** శంషాబాద్‌కు చెందిన ఫైలు నెంబర్ 7001230002464 కలిగిన దానిని ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నాకు అప్పగించినదని, యావద్మంది ప్రజలకు ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో, లింక్ డాక్యుమెంట్ అనగా (1) 22-01-2003 తేదీతో కలిగిన గిఫ్ట్ డీడ్, డాక్యుమెంట్ నెం. 149/2003 (ఇచ్చినవారు: శ్రీ ఎం. సత్యనారాయణ యాదవ్, మరియు తీసుకున్న వారు శ్రీ ఎం.వెంకటరమణ యాదవ్), రిజిస్టర్డ్ ఆఫీస్ చిక్కడపల్లిలో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ కాపీ ఉన్నది. విచారణలో ఒరిజినల్ కనిపించుట లేదని తెలియ వచ్చినది. ఇట్టి డాక్యుమెంట్ అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/ వ్యక్తులతో వ్యవహరించ రాదని సామాన్య ప్రజలు ఇందుమూలముగా హెచ్చరించబడి యున్నారు. ఎవరైన వ్యక్తి/ వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్లతో ఏ విధమైన వ్యవహారము నిర్వహించిననూ వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.

సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 దినములలోపుగా దిగువ సంతకం దారుకు తెలియచేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

**మేరెడ్డి నర్సింహ్మారెడ్డి, ప్యానల్ అడ్వకేట్**
**(LIC HFL కోడ్ HY-VNA-00001)**
**ఇంటి నం. 11-13-194/1/4,**
**ఫ్లాట్ నెం. 5, రోడ్ నం. 3,**
**గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట,**
**రంగారెడ్డి జిల్లా-500 035.**
**ఫోన్ నం. 6301426732**



**ప్రుడెన్షియల్ షుగర్ కార్పోరేషన్ లిమిటెడ్**
**CIN: L15432TG1990PLC032731**
**నమోదిత కార్యాలయం చిరునామా: "ఆకాష్ గంగ", ప్లాట్ నెం.#144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా**

**34వ వార్షిక సాధారణ సమావేశం నోటీసు, ఇ-ఓటింగ్ సమాచారం మరియు బుక్ క్లోజర్**

కంపెనీ 34వ వార్షిక సర్వసభ్య సమావేశం (AGM) సెప్టెంబర్ 30, 2024 మంగళవారం మధ్యాహ్నం 02:30 గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ (VC)/ఇతర ఆడియో విజువల్ మీన్స్ (OAVM) ద్వారా జరగనుందని దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. కంపెనీల చట్టం, 2013 (చట్టం) మరియు దాని కింద రూపొందించిన నియమాలు మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్మెంట్స్) నిబంధనలు, 2015 ('లిస్టింగ్ రెగ్యులేషన్స్') ప్రకారం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MCA)తో చదవబడిన సెప్టెంబర్ 19, 2024 నాటి జనరల్ సర్క్యులర్ నం. 09/2024 మరియు అదే అంశంపై MCA ద్వారా గతంలో జారీ చేయబడిన సర్క్యులర్ నం. ('MCA సర్క్యులర్లు') మరియు SEBI సర్క్యులర్ నం. SEBI/HO/CFD/CFD-PoD/2/P/CIR/2024/133 తేదీ అక్టోబర్ 3, 2024 నాటి మరియు కంపెనీలు తమ AGMలను VC/OAVM ద్వారా నిర్వహించడానికి అనుమతించాయి, తద్వారా వారి AGMలో సభ్యుల భౌతిక హాజరు యొక్క అవసరాలు మరియు తదనుగుణంగా పంపిణీ చేయబడతాయి.

మే 12, 2020 నాటి MCA సర్క్యులర్‌లు మరియు SEBI సర్క్యులర్‌కు అనుగుణంగా, మార్చి 31, 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కంపెనీ వార్షిక నివేదిక సాఫ్ట్‌కాపీతో పాటు 33 AGM ("నోటీస్")ని సమావేశపరిచే నోటీసు మరియు కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపెంట్స్/రిజిస్ట్రార్ మరియు షేర్ బదిలీ ఏజెంట్ (RTA) అంటే, M/s. R & D ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్టర్ చేయబడిన ఇ-మెయిల్ చిరునామా ఉన్న సభ్యులకు మాత్రమే ఇ-మెయిల్ ద్వారా పంపబడుతుంది VC లేదా OAVM ద్వారా AGMలో చేరడానికి సూచనలు మరియు ఇ-ఓటింగ్ ప్రక్రియలో భాగంగా మాట్లాడే విధానం నోటీసు మరియు వార్షిక నివేదికతో పాటు అందించబడతాయి.

ఫిజికల్ మోడ్‌లో షేర్‌లను కలిగి ఉన్న సభ్యులు లేదా వారి ఇ-మెయిల్ చిరునామాలు నమోదు చేయబడని వారు, pscl.secretarial@gmail.com వద్ద లేదా RTA వద్ద info@rdinfotech.net. కంపెనీకి ఈ క్రింది పత్రాలను పంపడం ద్వారా వారి ఇమెయిల్ చిరునామాను నమోదు చేసుకున్న తర్వాత ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా తమ ఓట్లను వేయవచ్చు

1. సంతకం చేసిన అభ్యర్థన లేఖ యొక్క స్కాన్ చేసిన కాపీ, పేరు, ఫోలియో నంబర్/DP ID మరియు క్లయింట్ ID మరియు కలిగి ఉన్న షేర్ల సంఖ్య మరియు పూర్తి పోస్టల్ చిరునామా
2. పాన్ కార్డ్ యొక్క స్వీయ-ధృవీకరించబడిన స్కాన్ చేసిన కాపీ; మరియు
3. నమోదైన సభ్యుని పోస్టల్ చిరునామాకు మద్దతుగా ఏదైనా పత్రాల స్వీయ-ధృవీకరించబడిన స్కాన్ కాపీ (ఆధార్ కార్డ్/తాజా విద్యుత్ బిల్లు/తాజా టెలిఫోన్ బిల్లు/డ్రైవింగ్ లైసెన్స్/చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్/ఓటర్ ID కార్డ్/బ్యాంక్ పాస్‌బుక్ వివరాలు వంటివి) వారి వాటా.

ఫిజికల్ మోడ్‌లో షేర్లను కలిగి ఉన్న సభ్యులు మరియు కంపెనీ/RTAలో ఇప్పటికే చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేసుకున్న వారు ఈ విషయంలో తదుపరి చర్య తీసుకోవలసిన అవసరం లేదు.

డీమ్యాట్ మోడ్‌లో షేర్లను కలిగి ఉన్న సభ్యులు వారి ఇ-మెయిల్ చిరునామా మరియు బ్యాంక్ ఆదేశాలను నేరుగా వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో అప్‌డేట్ చేయాలి.

చట్టంలోని సెక్షన్ 91 ప్రకారం కూడా నోటీసు ఇవ్వబడింది, కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) రూల్స్ 2014లోని రూల్ 10 మరియు సెబీ (LODR) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 42, రిజిస్ట్రార్ ఆఫ్ మెంబర్స్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ బుక్‌లు AGM ప్రయోజనం కోసం కంపెనీ మంగళవారం, సెప్టెంబర్ 23, 2025 నుండి మంగళవారం, సెప్టెంబర్ 30, 2025 వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడుతుంది.

వార్షిక సాధారణ సమావేశం నోటీసు, ఇ-ఓటింగ్ సూచనలు మరియు 2023-24 వార్షిక నివేదిక కంపెనీ వెబ్‌సైట్: **www.prudentialsugar.com** మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉన్నాయి, ఇక్కడ కంపెనీ ఈక్విటీ షేర్లు జాబితా చేయబడ్డాయి, అనగా., **www.bseindia.com** మరియు **www.nseindia.com**

ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఇ-ఓటింగ్ ప్రక్రియ మరియు విధానానికి సంబంధించి ఇ-ఓటింగ్ సూచనలను పరిశీలించవల్సిందిగా సభ్యులు అభ్యర్థించబడ్డారు. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏదైనా ప్రశ్న లేదా సమస్య ఉన్నట్లయితే, సభ్యులు **https://www.evoting.nsdl.com** వద్ద సహాయ విభాగంలో "తరచుగా అడిగే ప్రశ్నలు" (FAQ) మరియు "వాటాదారులు ఓటు వేయడానికి వినియోగదారు మాన్యువల్"ని కూడా సూచించవచ్చు. ఏదైనా సందేహం లేదా ఫిర్యాదు కోసం, సభ్యులు NSDL నెం. 022-4886 7000ని సంప్రదించవచ్చు లేదా **evoting@nsdl.co.in**కి ఇ-మెయిల్ వ్రాయవచ్చు లేదా **pscl.secretarial@gmail.com**కి ఇ-మెయిల్ వ్రాయవచ్చు.

**ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్** కోసం
**సం/- వినోద్ బైద్**
ఛైర్మన్
**DIN No. 00010142**

స్థలం: హైదరాబాద్
తేదీ: 07/09/2024



**జెనెక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్**
CIN: L24230TG1990PLC011168
**నమోదిత కార్యాలయం చిరునామా: సర్వే నెం.133, IDA బొల్లారం, జిన్నారం మండలం, మెదక్ - 502 325, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఇండియా**

**40వ వార్షిక సాధారణ సమావేశం నోటీసు, ఇ-ఓటింగ్ సమాచారం మరియు బుక్ క్లోజర్**

కంపెనీ 40వ వార్షిక సర్వసభ్య సమావేశం (AGM) సెప్టెంబర్ 30, 2025 మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ (VC)/ఇతర ఆడియో విజువల్ మీన్స్ (OAVM) ద్వారా జరగనుందని దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. కంపెనీల చట్టం, 2013 (చట్టం) మరియు దాని కింద రూపొందించిన నియమాలు మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్మెంట్స్) నిబంధనలు, 2015 ('లిస్టింగ్ రెగ్యులేషన్స్') ప్రకారం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MCA)తో చదవబడిన సెప్టెంబర్ 19, 2024 నాటి జనరల్ సర్క్యులర్ నం. 09/2024 మరియు అదే అంశంపై MCA ద్వారా గతంలో జారీ చేయబడిన సర్క్యులర్ నం. ('MCA సర్క్యులర్లు') మరియు SEBI సర్క్యులర్ నం. SEBI/HO/CFD/CFD-PoD/2/P/CIR/2024/133 తేదీ అక్టోబర్ 3, 2024 నాటి మరియు కంపెనీలు తమ AGMలను VC/OAVM ద్వారా నిర్వహించడానికి అనుమతించాయి, తద్వారా వారి AGMలో సభ్యుల భౌతిక హాజరు యొక్క అవసరాలు మరియు తదనుగుణంగా పంపిణీ చేయబడతాయి.

మే 12, 2020 నాటి MCA సర్క్యులర్‌లు మరియు SEBI సర్క్యులర్‌కు అనుగుణంగా, మార్చి 31, 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కంపెనీ వార్షిక నివేదిక సాఫ్ట్‌కాపీతో పాటు 40వ AGM ("నోటీస్")ని సమావేశపరిచే నోటీసు మరియు కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపెంట్స్/రిజిస్ట్రార్ మరియు షేర్ బదిలీ ఏజెంట్ (RTA) అంటే, M/s. R & D ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్టర్ చేయబడిన ఇ-మెయిల్ చిరునామా ఉన్న సభ్యులకు మాత్రమే ఇ-మెయిల్ ద్వారా పంపబడుతుంది. VC లేదా OAVM ద్వారా AGMలో చేరడానికి సూచనలు మరియు ఇ-ఓటింగ్ ప్రక్రియలో భాగంగా మాట్లాడే విధానం నోటీసు మరియు వార్షిక నివేదికతో పాటు అందించబడతాయి.

ఫిజికల్ మోడ్‌లో షేర్‌లను కలిగి ఉన్న సభ్యులు లేదా వారి ఇ-మెయిల్ చిరునామాలు నమోదు చేయబడని వారు, investorrelations@gennexlab.com వద్ద లేదా RTA వద్ద info@rdinfotech.net కంపెనీకి ఈ క్రింది పత్రాలను పంపడం ద్వారా వారి ఇమెయిల్ చిరునామాను నమోదు చేసుకున్న తర్వాత ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా తమ ఓట్లను వేయవచ్చు.

1. సంతకం చేసిన అభ్యర్థన లేఖ యొక్క స్కాన్ చేసిన కాపీ, పేరు, ఫోలియో నంబర్/DP ID మరియు క్లయింట్ ID మరియు కలిగి ఉన్న షేర్ల సంఖ్య మరియు పూర్తి పోస్టల్ చిరునామా
2. పాన్ కార్డ్ యొక్క స్వీయ-ధృవీకరించబడిన స్కాన్ చేసిన కాపీ; మరియు
3. నమోదైన సభ్యుని పోస్టల్ చిరునామాకు మద్దతుగా వారి షేర్‌హోల్డింగ్స్‌కు సంబంధించి ఏదైనా పత్రాల స్వీయ-ధృవీకరించబడిన స్కాన్ కాపీ (ఆధార్ కార్డ్/తాజా విద్యుత్ బిల్లు/తాజా టెలిఫోన్ బిల్లు/డ్రైవింగ్ లైసెన్స్/చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్/ఓటర్ ID కార్డ్/బ్యాంక్ పాస్‌బుక్ వివరాలు వంటివి) వారి వాటా.

ఫిజికల్ మోడ్‌లో షేర్లను కలిగి ఉన్న సభ్యులు మరియు కంపెనీ/RTAలో ఇప్పటికే చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేసుకున్న వారు ఈ విషయంలో తదుపరి చర్య తీసుకోవలసిన అవసరం లేదు.

డీమ్యాట్ మోడ్‌లో షేర్లను కలిగి ఉన్న సభ్యులు వారి ఇ-మెయిల్ చిరునామా మరియు బ్యాంక్ ఆదేశాలను నేరుగా వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో అప్‌డేట్ చేయాలి.

చట్టంలోని సెక్షన్ 91 ప్రకారం కూడా నోటీసు ఇవ్వబడింది, కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) రూల్స్ 2014లోని రూల్ 10 మరియు సెబీ (LODR) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 42, రిజిస్ట్రార్ ఆఫ్ మెంబర్స్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ బుక్‌లు AGM ప్రయోజనం కోసం కంపెనీ మంగళవారం, సెప్టెంబర్ 23, 2025 నుండి మంగళవారం, సెప్టెంబర్ 30, 2025 వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడుతుంది.

వార్షిక సాధారణ సమావేశం నోటీసు, ఇ-ఓటింగ్ సూచనలు మరియు 2024-25 వార్షిక నివేదిక కంపెనీ వెబ్‌సైట్: **www.gennexlab.com** మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉన్నాయి, ఇక్కడ కంపెనీ ఈక్విటీ షేర్లు జాబితా చేయబడ్డాయి, అనగా., **www.bseindia.com**

ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఇ-ఓటింగ్ ప్రక్రియ మరియు విధానానికి సంబంధించి ఇ-ఓటింగ్ సూచనలను పరిశీలించవల్సిందిగా సభ్యులు అభ్యర్థించబడ్డారు. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏదైనా ప్రశ్న లేదా సమస్య ఉన్నట్లయితే, సభ్యులు **https://www.evoting.nsdl.com** వద్ద సహాయ విభాగంలో "తరచుగా అడిగే ప్రశ్నలు" (FAQ) మరియు "వాటాదారులు ఓటు వేయడానికి వినియోగదారు మాన్యువల్"ని కూడా సూచించవచ్చు. ఏదైనా సందేహం లేదా ఫిర్యాదు కోసం, సభ్యులు NSDL నెం. 022-4886 7000ని సంప్రదించవచ్చు లేదా **evoting@nsdl.co.in**కి ఇ-మెయిల్ వ్రాయవచ్చు లేదా **investorrelations@gennexlab.com**కి ఇ-మెయిల్ వ్రాయవచ్చు.

**జెనెక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్** కోసం
**సం/- అరిహంత్ బైద్**
**మేనేజింగ్ డైరెక్టర్**
**DIN: 01171845**

స్థలం: హైదరాబాద్
తేదీ: 04/09/2025

## మధురానగర్‌లో లడ్డూ వేలం

హైదరాబాద్(సాక్ష్యం): మధురానగర్ అమీర్ పేట్ లో గత 20 సంవత్సరాలుగా డి ఆర్ ఆర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో డి ఆర్ ఆర్ ప్రాపర్టీస్ వారి గణేష్ లడ్డూ ప్రసాదాన్ని మామిడి



ఫణీంద్ర గారి కుటుంబం, మామిడి రాజా మహావీర్ అనిత గార్ల దంపతులు ( అమెరికా) గణేష్ లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఆర్ ప్రాపర్టీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రంగారావు కుటుంబం, కంపెనీ మార్కెటింగ్ డైరెక్టర్లు మార్కెటింగ్ మేనేజర్స్ ఎగ్జిక్యూటివ్స్ అడ్మిన్ స్టాఫ్ తో పాటు కస్టమర్లు శ్రేయోభిలాషులు మిత్రులు గణేష్ ఉత్సవాలలో భాగమైన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ దాసరి రంగారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి చింతన తో కూడిన ప్రశాంతమైన జీవితాన్ని అందరూ గడపాలని మరియు సమాజ సేవ కొరకు కూడా ప్రతి ఒక్కరూ ఆలోచన పరులై ఉండాలని తెలియజేశారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

చౌటుప్పల్ సెప్టెంబర్ 05 (సాక్ష్యం) చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు ఐతరాజు శివ నోముల నర్సింహయ్య పెట్రోల్ బంక్



ప్రక్కన నూతనంగా ఏర్పాటుచేసిన మద్రాస్ తాటి బెల్లం టి షాపు ను శుక్రవారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత స్వయం శక్తితో ఎదగాలని , చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కొయ్యడ సైదులు గౌడ్, రాచకొండ భార్గవ్, వల్లబోతు నారాయణ, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఊదరి శ్రీనివాస్, బద్రి లింగయ్య, కొంతం బుచ్చిరెడ్డి, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

### వేలంపాటలో రూ 1,12,021/- లడ్డూను దక్కించుకున్న బండారు శివ

చిట్యాల సెప్టెంబర్ 5(సాక్ష్యం) చిట్యాల మున్సిపాలిటీలో ఐదో వార్డు సంతోష్ నగర్ నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో 34వ గణేష్ నవరాత్రి ఉత్సవంలో భాగంగా లడ్డు వేలంపాటలో బండారు శివ రూ 1,12,021/-దక్కించుకోవడం జరిగింది ఈ సందర్భంగా నేతాజీ యువసేన సంఘం గౌరవ అధ్యక్షులు సైదులు మాట్లాడుతూ సంతోష్ నగర్ లో 34వ సారి వినాయక చవితి వేడుకలను సహకరించిన కాలనీవాసులకు పుర ప్రముఖులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వనవా వెంకటేశ్వర్లు వాసా విద్యాసాగర్, బుసా శ్రీనివాస్, రావు రామ్మోహన్ కొండ అంజయ్య ,చిరబోయిన కృష్ణ, ఉప్పునూతల నరసింహ, గుండెబోయిన శ్రీను, కొత్తపల్లి నరసింహ,కడారి సత్యనారాయణ, కొలోజు శ్రీకాంత్, కొత్తపల్లి శ్రీను, జంగిలి సైదులు,కొత్తపెల్లి యాదయ్య, రాధారపు గిరి,ఎడ్ల మురళి,శ్రీశైలం,సాగర్ల మహేష్, శివ సాయి,రాజు తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుని పూజలో పాల్గొన్న కాటం సత్తయ్య దందంపతులు

చిట్యాల సెప్టెంబర్ 5(సాక్ష్యం): చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బీసీ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో శుక్రవారం నాడు కాటామ్ శోభా సత్తయ్య దంపతులు గణనాథుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. గణనాథుని ఆశీర్వచనంతో రైతులు ప్రజలు పంటలు బాగా పండి అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# నవ్య హాస్పిటల్ నూతన భవనంలోనికి మార్పు

### ప్రారంభించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి,డాక్టర్ చెరుకు సుధాకర్ లు

నల్లగొండ, సాక్ష్యం: గత పది సంవత్సరాలుగా నల్లగొండ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు డా.సుహాస్ సేవలందిస్తున్నారు.శుక్రవారం నవ్య మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను నూతన భవనంలోకి మార్చారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి,డా.చెరుకు సుధాకర్ లు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి, నాణ్యమైన వైద్యం సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు.పట్టణంలోని డిఈవో ఆఫీస్ సమీపంలో నూతనంగా నిర్మించిన నవ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. సామాన్యుల



కు సైతం అందుబాటులో కార్పొరేట్ వైద్యం అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్న నవ్య మల్టీ యజమాన్యాన్ని వారు అభినందించారు.నవ్య ఆసుపత్రిలో గత పది సంవత్సరాలుగా ఎంతోమంది రోగులకు సేవలు అందిస్తున్నారని అన్నారు.ఈ హాస్పిటల్ లో అన్ని రకాల వ్యాధులకు చికిత్సను అందిస్తున్నారని,నవ్య ఆసుపత్రి జిల్లాలో మంచి పేరు,ప్రఖ్యాతలు తెచ్చుకుందని కొనియాడారు. ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో నాణ్యమైన వైద్యాన్ని రోగులకు అందిస్తూ అందరిసహకారంతో పేదవారికి వైద్యం అందించడంలో ఎంతో ఆనందం ఉందని డా. సుహాస్ చెప్పారు.అదేవిధంగా నల్గొండ జిల్లా ప్రజలు నవ్య ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. నాణ్యమైన వైద్యం సేవలు అందిస్తాం.ఆదరించాలని ఆయన కోరారు.ఈప్రారంభకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లుబసిరుద్దీన్,డాక్టర్లు పివిఎన్ మూర్తి,ప్రభాకర్ గౌడ్,ముధ బీర్,ప్రవీణ్ కుమార్, న్యాయవాదులు కిషోర్,సైదులు ప్రజా సంఘాల నాయకులు కే పర్వతాలు,చెరుకు లక్ష్మి, పాలడుగు నాగార్జున,బగరం శ్రీనివాస్,పందులసైదులు,బోనగిరి దేవేందర్,మాజీ కౌన్సిలర్ సలీం,గాద శివ,రమేష్,కొండేటి మురళి,సైదులు,వెంకటేష్ జయచందన్,శ్రీనివాస్, కళ్యాణ్ హాస్పిటల్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ట్రస్మా ఆధ్వర్యంలో గురుపూజోత్సవ దినోత్సవం

### ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు ఘన సన్మానం

చిట్యాల సెప్టెంబర్ 5(సాక్ష్యం): మారుతున్న కాలానికి విద్యారంగంలో




పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి నూతన టెక్నాలజీతో విద్యాబోధన కొనసాగించాలని రికగ్నైసేడ్ స్కూల్ మేనేజ్మెంట్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు సాధన మధుసూదన్ అన్నారు చిట్యాల పట్టణంలో శుక్రవారం నాడు ట్రస్మా మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ మారుతున్న విద్యా వ్యవస్థ కనుగొనగా ఉపాధ్యాయ లోకం విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు కార్పొరేట్ వ్యవస్థ గ్రామ మండల స్థాయికి అతివేకంగా పాకుతుందని బడ్జెట్ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. మండల విద్యాధికారి సైదా నాయక్ మాట్లాడుతూ



పెరిగిపోవడానికి అవకాశం ఉందని అన్నారు భావితరాల వికాసం దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ జాతీయ సలహాదారులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లె వినయ్ కుమార్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ముక్కామల రామ్మోహన్ నాయకులు సుందర్ రాజ్ గట్టు అలెగ్జాండర్ రెడ్డి వ్యవహార్తలు కే శ్రీధర్,శంకర్,పెద్ది నరేందర్, ప్రకాష్,పంతంగి నరసింహ, నమ్ముల ఆనంద్,కుమార్,బొడిగ విజయ్ కుమార్,బొడిగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు అనంతరము ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శాలువాలు జ్ఞాపికలతో సన్మానించడం జరిగింది.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

### - ట్రినిటీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

### - చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్ సెప్టెంబర్ 05 (సాక్ష్యం )




అన్ని వృత్తులకెల్లా ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదని చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని ట్రినిటీ హైస్కూల్ ఆధ్వర్యంలో మండలంలోని అల్లాపురం పరిధిలోని సరళ మైసమ్మ దేవాలయం వద్ద శుక్రవారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరయ్యారు. గురుపూజోత్సవాన్ని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ట్రినిటీ పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి వరకు ఎదిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని, డాక్టర్లు, లాయర్లు, ఉన్నత అధికారులను తయారు చేసేది ఉపాధ్యాయులు మాత్రమేనన్నారు. ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆ దేశంలో ఉపాధ్యాయులు పాత్ర ఎంతో కీలకమన్నారు. సరళ మైసమ్మ దేవాలయం ఆవరణలో గురువుల సన్మానించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఉపాధ్యాయ బృందమంతా ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కే వి బి కృష్ణారావు, పంతంగి మాజీ సర్పంచ్ సత్యం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






## చిలుకూరి భద్రమ్మకు నివాళు లర్పించిన చెరుపల్లి సీతారాములు

చిట్యాల సెప్టెంబర్ 5(సాక్ష్యం): చిట్యాల పట్టణానికి చెందిన ప్రముఖ ఔషధ వ్యాపారి చిలుకూరి ప్రసాద్ సతీమణి భద్రమ్మ అనారోగ్యం కారణంగా (70)మృతి చెందడంపట్ల సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.చిట్యాల లో శుక్రవారం నాడు ఆయన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,



అవిశెట్టి శంకరయ్యలతో కలిసి భద్రమ్మ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె భర్త ప్రసాద్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి, ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ ఔషధ వ్యాపారి కాగా, భార్య భద్రమ్మ చిట్యాల చేనేత సహకార సంఘం లో ఐదు సంవత్సరాల పాటు డైరెక్టర్ గా పని చేశారని గుర్తు చేశారు.ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. వీరితో పాటు ఆమె అంత్యక్రియల్లో సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య,చెరుపల్లి రామచంద్రం,గుడిసె లక్ష్మి నారాయణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు కుకుడాల గోవర్ధన్, గంజి వెంకటేశం, గుండెబోయిన సైదులు, జంపాల వెంకన్న,చెరుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

సదాశివపేట సాక్ష్యం న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని






ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ భారత దేశంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేయడమే కాకుండా భారత విద్యా విధానాన్ని ఉన్నత స్థాయిలో నిలపడానికి కారణం అయినారని, అందుకుగాను సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకొంటామని తెలిపినారు. వ్యక్తిలో విజ్ఞానాన్ని నింపి అజ్ఞానాన్ని పారదోలేవాడు గురువు అని ,అందుకొరకే గురువు భగవంతుడితో సమానమని గురువు నేర్పిన అడుగుజాడలలో నడిచిన వ్యక్తులు సమాజంలో ఉన్నత పౌరులుగా రాణిస్తున్నారని సమాజంలో గురువు విలువ వెలకట్టలేనిదని, అందుకే గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ అని భారతీయ జ్ఞాన పరంపర తెలుపుతుందని తెలియజేసినారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో హరితహారం లో భాగంగా చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# గంగకు చేరిన గోపిరెడ్డి నగర్ గణనాథుడు



**కోదాడ సెప్టెంబర్ 5 (సాక్ష్యం )** కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద నిమజ్జనం సందర్భంగా శుక్రవారం స్థానికులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం గోపిరెడ్డి నగర్ లో వీధుల్లో శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది యువకుల నృత్యాలు డప్పు చప్పుళ్ళు బాణాసంచా మహిళల కోలాటాలతో వినాయక నిమజ్జన ఊరేగింపు కోలాహలంగా మారింది వందలాదిమంది భక్తులు నిమజ్జనంలో పాల్గొని ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధి గుండా కమిటీ సభ్యులందరూ కలిసి గణనాథుని గంగకు చేర్చారు. కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు ఎర్రసాని మహేష్ రెడ్డి పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గాయం బ్రహ్మానంద రెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్ర సాని వెంకటరెడ్డి, పరిపూర్ణ చారి తదితరులు భక్తులు పెద్దలు పాల్గొన్నారు.

# కోదాడ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



**కోదాడ సెప్టెంబర్ 3 సాక్ష్యం )** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కోదాడ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషిచేసి, విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచి జిల్లాలో ఉత్తమ పాఠశాలగా నిలిపిన మాజీ ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావును కోదాడ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మునగాల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు జాకీర్ ను సన్మానించారు. మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్, వాకర్స్ క్లబ్ సభ్యులు పంది కళ్యాణ్ వాలీబాల్ కోచ్ జూలూరి వీరభద్రం, డిటి జానకి రామ్ రెడ్డి, కోదాడ డిప్యూటీ తాసిల్దా తాసిల్దార్ క్రీడాకారులు శ్రావణ,చిన్న, భాస్కర్, సాయిరాజు, బాగ్దాడ్, అడ్వకేట్ గట్ల నరసింహారావు,సాయి శీను పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డు
# లబ్దిదారులకు రేషన్ బియ్యం అందజేత



**కోదాడ సెప్టెంబర్ 5 (సాక్ష్యం)** కోదాడ మండలం కూచిపూడి తండా గ్రామంలో కొత్త రేషన్ కార్డ్ కోసం అప్లికేషన్ చేసుకున్న వారిలో అర్హులై మంజూరయిన వారికీ గ్రామం లోని రేషన్ షాపులో కార్డు మరియు నాణ్యమైన సన్న బియ్యంను గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాదావత్ హాజీ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముకుంద నాయక్ చేతుల మీదగా శుక్రవారం అందించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కోదాడ నియోజకవర్గ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుతో పాటు ప్రతి నెల నాణ్యమైన సన్న బియ్యం పంపిణి చేయాలనీ కోరుకున్నారు.

# జిల్లాలోని కేజీబీవీలు ఉత్తమ విద్యా ప్రమాణాలకు ఆదర్శం

– ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ )5 సెప్టెంబర్** రామాయణపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన నాణ్యతను స్కూల్ పరిసరాల్లోని వసతి గదులు,, ఫర్నిచర్, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని సూచించారు. ఆయా తరగతులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి టీచింగ్ విధానం, వారి విద్యాభ్యాసాలపై ఆరా తీశారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ గురుతర బాధ్యత నిర్వహిస్తున్నారని కొనియాడారు . అనంతరం రామాయంపేట మున్సిపాలిటీలో గణేష్ నిమజ్జన ప్రాంతాలను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుంది

– పేదప్రజల పై పన్నుల భారం తగ్గించేందుకు జిఎస్టీలో మార్పులు చేసింది



**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 05( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ పట్టణంలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు సిందోల్ దశరథ్, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పత్రీ రామక్రిష్ణపాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టి తగ్గింపు ద్వారా ధరలు తగ్గి ప్రజలకు మేలు జర్గుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికి కృషి చేస్తుందని రాష్ట్రంలో కూడా రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సగుణకర్, మాణిక్,వడ్ల సాయందర్,పవన్, సిద్దయ్య స్వామి,నాందేవ్,వెంకట్ రెడ్డి, అరవింద్,కమ్మ సాయి, విజయ్,మోహన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# తార్నాక లేబర్ అడ్డా వద్ద అన్నదాన కార్యక్రమం





**సికింద్రాబాద్, సెప్టెంబర్ 5 (సాక్ష్యం)** తార్నాక సెయింట్ ఆన్స్ స్కూల్ పక్కన లేబర్ అడ్డా వద్ద వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆటో యూనియన్ నాయకులు, బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రెసిడెంట్ అనిత, అనూష , బిజెపి తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్ యాదవ్, రజక సంఘం నాయకులు కొన్నే సంపత్, కిరణ్ గౌడ్ రాజనర్సింహ, మోర్చా నాయకులు మణికంఠ, మురళి టెంపుల్ సాయి, నరేష్, శ్రీను ఆర్ట్స్ , లేబర్ అడ్డ నాయకులు ఆటో మల్లయ్య, వెంకన్న, నరేష్, లక్ష్మణ్ స్వామి, సందీప్ నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ శోభాయాత్రలో కాంగ్రెస్ పార్టీ
# మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు అల్లీబాయ్





**కోదాడ సెప్టెంబర్ 5 (సాక్ష్యం)** పట్టణంలో గణేష్ శోభాయాత్రలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు అల్లీబాయ్ శుక్రవారం పాల్గొన్నారు. భక్తులు కేరింతలు కొడుతూ గణనాథుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. వేడుకల్లో చాపల దుర్గ, జి సాత్విక, దుర్గా భవాని, సీహెచ్ పవన్, పి వినయ్ పాల్గొన్నారు.

# యస్‌యస్‌రావు ఆధ్వర్యంలో గురు పూజోత్సవం



**కోదాడ సెప్టెంబర్ 3 (సాక్ష్యం )** నడక నేర్పి,మంచి, చెడులు తెలిపిన ప్రథమ గురువు మా మాతృమూర్తి సేకు వెంకట నాగ వరలక్ష్మి,విద్యాబుద్ధులు నేర్పించి ,మాలో మానవత్వం నింపి, సమాజంలో మాకు ఒక మంచి గుర్తింపు వచ్చేందుకు కృషి చేసిన,మా ద్వితీయ గురువు మా సేకు వెంకటేశ్వర్లు అని యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు, ఎస్ జి ఎస్ కళాశాల, జగ్గయ్యపేట ప్రిన్సిపాల్ యస్ రమేష్ లు అన్నారు. శుక్రవారం గురుపూజోత్సవ సందర్భంగా తమ తల్లి దండ్రులకు ,తమకు విద్య నేర్పిన అందరి గురువులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మదర్ తెరిసా మెమోరియల్
# అవార్డు అందుకున్న తమలపాకుల సైదులు




**కోదాడ సెప్టెంబర్ 5 (సాక్ష్యం)** బెతెస్త ఫౌండేషన్ మొదటి సందర్భంగా తెలంగాణ రాష్ట్రాల నలుమూలల నుండి బెతెస్త ఫౌండేషన్ ఫౌండర్ దుర్గం ప్రభాకర్ వివిధ రంగాలలో పని చేసే వాళ్లను గుర్తించి అవార్డులు ప్రధానం చేసినారు దానిలో భాగంగా సూక్ష్మ కళాకారుడు తమలపాకుల సైదులు గుర్తించి మదర్ తెరిసా అవార్డును సూర్యాపేట పట్టణంలో మదర్ తెరిసా ఫౌండర్ దుర్గం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి అరుణ శ్రీ, ప్రముఖుల చేతులమీదుగా అవార్డులు అందజేసినారు.

## ఓల్డ్ మల్లాపూర్ యువశక్తి
# యూత్ క్లబ్ గణనాథుడికి ప్రత్యేక పూజలు



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 5 ( సాక్ష్యం)** గణేష్ నవరాత్రి ఉత్సవాలు మల్లాపూర్ లో వైభవంగా జరుగుతున్నాయి. ఓల్డ్ మల్లాపూర్ యువశక్తి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 42వ సంవత్సర వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## విజయపురి కాలనీలో గణనాదుడిని
# దర్శించుకున్న లాలాగూడ సిఐ రఘుబాబు

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 5 ( సాక్ష్యం)**..గణేష్ ఉత్సవాల సందర్భంగా తార్నాక విజయపురి కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద స్వస్తిక్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జనం కార్యక్రమానికి ముఖ్య అతిధి గా లాలాగూడ ఇన్స్పెక్టర్ రఘుబాబు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాదాస్ శరన్ కట్ట, శివ, ప్రణయ్, హేమంత్, చందు, స్వస్తిక్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జన
# కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి

– ప్రత్యేకించి యువకులు ఎక్కడా అత్యుత్సాహం ప్రదర్శించవద్దని సూచించిన కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 5 సెప్టెంబర్** ఉత్సవ కమిటీల సహకారంతో క్రమశిక్షణను పాటిస్తూ 9 రోజులపాటు ప్రశాంతంగా జిల్లాలో గణేష్ నవరాత్రులను జరుపుకున్నాము. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం జిల్లాలోని రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మరియు మెదక్ మండలం కొంటూర్ వద్ద వినాయక నిమజ్జనం నీ మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ తో కలిసి ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీల సహకారంతో క్రమశిక్షణను పాటిస్తూ 9 రోజులపాటు జిల్లాలో గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకున్నారని, గణేష్ శోభాయాత్ర తో పాటు, నిమజ్జనాన్ని కూడా ఇదేవిధంగా కొనసాగించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, తదనగుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్యశాఖ, పోలీస్, రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని, భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. గణేష్ నిమజ్జనం ఊరేగింపులోని నిమజ్జన ప్రదేశాల్లో ప్రత్యేకించి యువకులు ఎక్కడా అత్యుత్సాహం ప్రదర్శించవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లను మానుకొని మన పూర్వీకులు ఇచ్చిన ఆదర్శాలు, సందేశాల స్ఫురణతో నిమజ్జనంలో పాల్గొనాలని, ఒక సంకల్ప దీక్షతో అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట తాసిల్దార్ రజని, మున్సిపల్ కమిషనర్, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో మహా లడ్డు ప్రసాదం పొందిన
# న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో హనుమాన్ నగర్ కాలనీలో హనుమాన్ దేవాలయంలో భక్తిశ్రద్ధలతో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం విఘ్నేశ్వరుని విగ్రహాన్ని వినాయక చవితి సందర్భంగా ప్రతిష్టాపించి నిత్యం భజన భజంత్రీలతో 11 రోజులపాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుడిని ఆరాధిస్తారు. ఈ యొక్క వేడుకలలో 9వ దినము రోజున జరిపే పూజ వేడుకలలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పాల్గొని ఆ యొక్క మహాగణపతి విఘ్నేశ్వరుడు యొక్క ఆశీర్వాదం పొంది, విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ఆలయ పూజారి శివకోటి పంతులు గారిచే శాలువాతో ఘనంగా సత్కరించి ఆ విఘ్నేశ్వరుడు యొక్క మహా లడ్డు ప్రసాదాన్ని న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పొందారు. ఇట్టి సందర్భంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ భక్తిశ్రద్ధలతో మహాగణపతి విగ్నేశ్వరుడి లడ్డు ప్రసాదం ఆ విగ్నేశ్వరుడు యొక్క ఆశీర్వాదంతో, అనుగ్రహం తోనే పొందడం,స్వీకరించడం ఎంతో ఆనందదాయకమని విఘ్నేశ్వరుడి ఆశీస్సులు, అనుగ్రహం ఉంటే చేపట్టే ప్రతి కార్యము విజయపతమేనని విఘ్నేశ్వరుడిని వేడుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు కొల్కూరి ప్రవీణ్, ఈశ్వరయ్య, వీరేశం, సంగమేశ్వర్, కృష్ణారెడ్డి, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాణానికి అధ్యాపకుడే మార్గదర్శకుడు




**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డికి చెందిన జీవశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సదయకుమార్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. తమ కళాశాలలో జీవశాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్న డాక్టర్ సదయ్యకుమార్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఉపాధ్యాయ అవార్డును ప్రకటించినది. ఈ అవార్డును ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శిల్పారామం లో నిర్వహించిన కార్యక్రమంలో ఉన్నత విద్యా కమిషనర్ యువసేన ఐ.ఏ.ఎస్. మరియు ఇతర ప్రముఖుల నుండి స్వీకరించడం కళాశాలకే గర్వకారణం అని తెలిపినారు. నవ సమాజ నిర్మాణంలో అధ్యాపకుని పాత్ర నిర్మాణాత్మకమైనదని, అధ్యాపకుడు లేకపోతే సమాజ నిర్మాణము జరగదని, విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా చేసి సమాజంలో వారు గౌరవప్రదమైన జీవనాన్ని గడపడానికి అధ్యాపకుడే మూల కారకుడని తెలిపినారు. జవహర్లాల్ నెహ్రూ అన్నట్లుగా భారతదేశ భవిష్యత్తు తరగతి గదిలోని నాలుగు గోడల మధ్య నిర్మాణం అవుతుందని, ఉపాధ్యాయుడు తన జీవితాన్ని విద్యార్థుల శ్రేయస్సుకేటాయిస్తాడని, అందుకే సమాజంలో ఉన్నతమైన గౌరవము ఉపాధ్యాయులకే లభిస్తుందని తెలిపినారు. తమ అధ్యాపకుడు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించడం పట్ల కళాశాల అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ కళాశాలకు గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించడం గర్వకారణం అని ప్రిన్సిపల్ తెలిపినారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 05( సాక్ష్యం న్యూస్ )** మనూర్ మండలం రాయిపల్లి గ్రామంలో జామా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో 1500 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ ఘనంగా నిర్వహించారు..... మొహమ్మద్ ప్రవక్త జన్మదిన మిలాద్ ఉన్ నబీ జరుపుకుంటారని ఇమామ్ రోషన్ ఖాద్రి గారు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆనంత కరుణామయుడైన అల్లాహ్ సర్వమానవాళి శ్రేయస్సు శాంతిని నెలకొల్పడం కోసం ఆఖరి ప్రవక్త ముహమ్మద్ ఎన్నుకున్నట్లు అంతిమ (దైవ గ్రంథం ) పవిత్ర ఖురాన్ లో చెప్పబడిందని పేర్కొన్నారు. మొహమ్మద్ ప్రవక్త చూపిన అడుగుజాడలలో ప్రతి ముస్లిం సోదరులు నడవాలని సూచించారు. మరియు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జామా మస్జిద్ కమిటీ సభ్యులు మరియు గ్రామ మైనార్టీ సోదరులు పెద్దలు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ

**ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ**

**పెట్టుబడుల ఆకర్షణకు సహకరించాలని వినతి**

న్యూఢిల్లీ, సెప్టెంబర్5(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ– శాఖల మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 45 నిమిషాలపాటు ఈ భేటీ– కొనసాగింది. ఈ సందర్భంగా యోగాంధ్ర టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు ప్రధానమంత్రి మోదీ. ఏపీకి కేంద్ర ప్రభుత్వ సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో చర్చించారు లోకేష్. జీఎస్టీ స్లాబ్‌ల హేతుబద్ధీకరణ, సంస్కరణల అమలుపై ప్రధాని మోదీకి లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి విద్యారంగంలో ఉపయోగించే పలు రకాల వస్తువులపై పన్ను తగ్గించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఏపీలో పెట్టు–బడులు, పరిశ్రమల స్థాపన, సింగపూర్‌లో ఏపీ బృందం పర్యటన వివరాలను ప్రధానికి



వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. రాష్ట్రంలో ఐటీ–, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లతో మోదీని కలిసిన లోకేశ్.. నాలుగు నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానమంత్రిని కలవడం విశేషం.

## అసెంబ్లీకి వరుసగా గైర్ హాజరు

**జగన్ సభ్యత్వం రద్దు కావచ్చు**

**డిప్యూటి స్పీకర్ రఘురామ రాజు**

భీమవరం, సెప్టెంబర్5(సాక్ష్యం): ప్రతిపక్ష హోదా అడుగుతున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ– స్పీకర్ రఘు రామ కృష్ణరాజు హాట్ కామెంట్స్ చేశారు. జగన్ చంటి పిల్లాడని.. చందమామా కోసం మారాం చేసినట్లుగా ఆయన చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. జగన్ 60 రోజులు అసెంబ్లీ సమావేశాలకు రాకపోతే ఆటోమేటిక్‌గా డిస్ క్వాలిఫై అయిపోతారని ఎద్దేవా చేశారు. ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు జగన్ రాకపోతే పులివెందుల అసెంబ్లీకి బై ఎలక్షన్ వచ్చే అవకాశం ఉండవచ్చని చెప్పుకొచ్చారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లాలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా రఘురామ మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేలు శాసనసభా సమావేశాలను బహిష్కరిస్తే ఆ పదవికి అర్హత లేనట్లు–గానే భావించాలని పేర్కొన్నారు. వయసులో పెద్దవాడిగా, శాసనసభా ఉపసభాపతిగా సమావేశాలకు జగన్ రావాలని కోరుతున్నానని అన్నారు. ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు రావడానికి జగన్ సిద్ధమా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారని.. ఆ సవాల్‌ను జగన్ స్వీకరించాలని సూచించారు. వైసీపీ గెలిచిన 11 స్థానాలకు కూడా బై ఎలక్షన్ వచ్చే అవకాశాలు ఉన్నాయని రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు.

## ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాం

రాజమండ్రి, సెప్టెంబర్5(సాక్ష్యం): ప్రతిపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీ సమావేశాలకు వస్తామన్న మా డిమాండ్‌కు కూటమి ప్రభుత్వం తోకముడుస్తుందని శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం విమర్శించారు .. ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ఆక్రమాలు చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులను చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో లూటీలు గృహ దహనాలు మానభంగాలు జరుగు తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో దారుణమైన పరిస్థితులు చోటు– చేసుకుంటున్నాయని విమర్శించారు. ఇలాంటి పద్ధతులు కొనసాగితే మంచిది కాదని హితవు పలికారు. రెడ్ బుక్ రాజ్యాంగాలు పనికిరావని, ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించకూడదని తమ్మినేని సీతారాం అన్నారు.. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని ములాఖాత్‌లో కలిశారు. ఆయనతో పాటు– కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యేలు ఎన్.ఆర్ విశ్వనాథన్ , టీటీడీ బోర్డు మాజీ డైరెక్టర్ సి. విష్ణు రెడ్డి ఉన్నారు.. అనంతరం రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద తమ్మినేని సీతారాం మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయడం ఇది రెండోసారి అన్నారు. నిర్దోషులను దోషులుగా చిత్రీకరించి జైల్లో పెడుతూ.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీ మిథున్ రెడ్డి నిర్దోషి , కచ్చితంగా తన నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకొని బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగం ఎందుకు ? ప్రజాస్వామ్యంలో ఇటు–వంటివి ఏమీ పనికిరావని అన్నారు. ఇది ప్రభుత్వానికి పద్ధతి కాదని, దీనిని సీరియస్ గా పరిగణిస్తున్నామని అన్నారు.

ప్రతిపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీ సమావేశాలకు వస్తామన్న మా డిమాండ్ కు కూటమి ప్రభుత్వం తోక ముడుస్తుందని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలపై అసెంబ్లీలో చర్చించడం ఎందుకు..? అంటూ ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలు ఎలా అమలు అవుతున్నాయో ప్రజలే చెప్తారని తమ్మినేని సీతారాం అన్నారు.

# ఇంటర్ నుంచే పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి

**హాస్టళ్లతో సమన్వయం చేసుకుంటూ సాగాలి**

**జాతీయ విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించేలా తర్ఫీదు**

**ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**

విజయవాడ, సెప్టెంబర్5(సాక్ష్యం): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. సర్వేపల్లి జయంతి సందర్భంగా ఆయనకు నివాళు లర్పించారు. విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ చదువుతున్నప్పుడే పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా విద్యార్థులను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు సూచించారు. హాస్టళ్లతో విద్యాశాఖ సమన్వయం చేసుకుంటూ విద్యార్థులను పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేయాలని ఆదేశించారు. ఇటీవల ఐఐటీలకు వెళ్లిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తనను కలిశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు సాధించేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో అన్నారు.పిల్లల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. విద్యాశాఖలో ఏడాదిలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. లీప్ మోడల్‌ను అందరం కచ్చితంగా అమలు చేయాలి. మెగా పేరెంట్–టీచర్ సమావేశాలు ఏర్పాటు– చేశాం. పిల్లలను యోగా, క్రీడలు, ఎన్‌సీసీ వైపు ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వ విద్యను రాజకీయాలకు దూరంగా ఉంచాం. పుస్తకాల సంచులపై ప్రముఖుల ఫోటోలు ముద్రించాం.



ఆంధ్ర యూనివర్సిటీకి నాలుగో ర్యాంక్ రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటివి మరిన్ని రావాలని ఆకాంక్షిస్తున్నట్లు– స్పష్టం చేశారు. పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. అంకితభావంతో పనిచేస్తూ ముందుతరాలకు మార్గదర్శులు కావాలని టీ–చర్లకు సూచించారు. గురువులు చూపించిన దారిలో నడవడం వల్లే తాను స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ–లో చదువుకోగలిగానని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ పేర్లు పెట్టాం. చంద్రబాబు అంటేనే డీఎస్సీ.. డీఎస్సీ అంటే చంద్రబాబు. ఆయన ఆధ్వర్యంలో 13 డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చి 1,83,000 టీచర్ పోస్టులు భర్తీ చేశారు. మొన్నటి డీఎస్సీపై 70 కేసులు పెట్టారు.. అయినా వెనక్కి తగ్గలేదు. న్యాయపరమైన సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం అని లోకేశ్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# టీచర్ల ప్రభావం ఎప్పటికీ మరవలేం

**మన కటుఉంబ వ్యవస్థను కాపాడుకోవాలి**

**ఐఐటి రామయ్య శిక్షణ తీరు అమోఘం**

**ఉపాధ్యాయ వేడుకల్లో సిఎం చంద్రబాబు ఆసక్తిర వ్యాఖ్యలు**

విజయవాడ, సెప్టెంబర్5(సాక్ష్యం): టీచర్లను జీవితంలో ఎప్పుడూ మరిచిపోలేమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలో ఏర్పాటు– చేసిన గురుపూజోత్సవంలో ఆయన పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఉన్న కుటుంబ విలువలు ప్రపంచంలో ఎక్కడా లేవు. భార్యాభర్తలు పరస్పరం గౌరవించుకోవడం.. పిల్లల కోసం కష్టపడటం ఎక్కడా లేవు. ఈ విలువలు కాపాడుకుంటే చాలు..మన పిల్లలు ఏదైనా సాధిస్తారని అన్నారు.

అలాగే పిల్లల్లో స్ఫూర్తిని కలిగించేది, మనలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి బయటకు తీసేది గురువులే. భక్తవత్సలం అనే ఉపాధ్యాయుడు నా జీవితంలో స్ఫూర్తి నింపారు. నేను నిత్య విద్యార్థిని.. ప్రతి రోజు ఏదో ఒకటి నేర్చుకుంటానని అన్నారు. ఐఐటీ– కోచింగ్ విషయంలో చుక్కా రామయ్య కచ్చితంగా ఉండేవారు.

పదివేల మంది దరఖాస్తు చేస్తే వందమందికి ఐఐటీ– శిక్షణ ఇచ్చేవారు. వందకు వందమందినీ ఐఐటీకి పంపేవారు.. అదీ ఆయన గొప్పతనం. ముఖ్యమంత్రిగా నేను సిఫారసు చేసినా సీటు– ఇవ్వబోనని చెప్పేవారు. అందుకే చుక్కా రామయ్య అంటే గౌరవం పెరిగింది.. పిలిపించి మాట్లాడా. మీ కోచింగ్ ప్రత్యేకత ఏమిటని అడిగి తెలుసుకున్నా అని సీఎం తెలిపారు. ఇకపోతే సాధారణంగా రాజకీయ నాయకుల పిల్లలు చదువుకోరు. లోకేశ్ చదువు గురించి నా అండగా ఉన్నాం. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం ఇస్తున్నామని అన్నారు. నేను ఉండగా ఉద్యోగులకు ఇబ్బంది రాదు.. రానివ్వను. ఉద్యోగుల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత నాది. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టీ–చర్లు తమ సిలబస్‌ను కూడా రీరైట్ చేసుకోవాలి.



భార్యే చూసేది.. ఆ క్రెడిట్ ఆమెదే. డీఎస్సీ అంటే ఎప్పుడూ జాప్యం చేయను.. సమయానికి భర్తీ చేస్తా. ఒకప్పుడు టీ–చర్ల బదిలీలు జడ్పీ ఛైర్మన్ చేతిలో ఉండేవి. టీచర్ల బదిలీల్లో కౌన్సిలింగ్ పక్రియ తెచ్చింది నేనే. కొన్ని ఉద్యోగాల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువ సంపాదిస్తున్నారు. తల్లికి వందనం పేరుతో పిల్లలు చదువుకునేందుకు పిల్లలకు ఎలాంటి సిలబస్ అవసరమో రివైజ్ చేసుకోవాలి. టెక్నాలజీ విషయంలో నేటితరం పిల్లలు చాలా ఫాస్ట్‌గా ఉన్నారు. సమాజంలో జరిగే మార్పులకు అనుగుణంగా కరిక్యులమ్ ఉండాలి. ఉపాధ్యాయులు కూడా నిత్యం అప్‌డేట్ కావాలి. పిల్లల్లో సృజనాత్మకతను పెంచే బాధ్యత గురువులదేనని అన్నారు.

## 18నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

అమరావతి, సెప్టెంబర్5(సాక్ష్యం): ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 18న ఉదయం 9 గంటలకు శాసనసభ ప్రారంభం కానుండగా అదే రోజు ఉదయం 10 గంటలకు శాసనమండలి ప్రారంభం కానుంది. సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనేది ఉభయ సభలు వివివిడిగా బీఏసీ సమావేశాలు నిర్వహించి నిర్ణయించనున్నాయి. అసెంబ్లీ సమావేశాలు18వ తేదీ ఉదయం 9 గంటలకు, కౌన్సిల్ సమావేశాలు ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. మొదటి రోజు సమావేశం అనంతరం రెండు సభల బిఎసి సమావేశాలు జరుగుతాయి. ఆ రోజు సమావేశాల ఏజెండా, ఎన్ని రోజులు సభలు జరగాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటారు. ఈ సారి కూడా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాబోమని ఇప్పటికే వైసీపీ అధినేత జగన్ చెప్పారు. అయితే, వరుసగా 60 అసెంబ్లీ పని దినాలు హాజరుకానిపక్షంలో అనర్హత వేటు పడుతుందని ఇప్పటికే డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణంరాజు వైసీపీ నేతల్ని హెచ్చరించారు.

ఇలా ఉండగా, తిరుపతిలో సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు– చేస్తున్నారు. ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు– ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారు. సమావేశాల ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించించేందుకు ఏర్పాట్లు– చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు– కూడా అయ్యన్న పేర్కొన్నారు.

# జగన్ నిర్లక్ష్యంతో అమరావతికి దెబ్బ

**కూటమి రాకతో జోరుగా రాజధాని పనులు**

**అమరావతిలో అంతర్జాతీయవిమానాశ్రయం అభివృద్ధి**

**అరాచకం కావాలా..అభివృద్ధా అన్నది ఆలోచించాలి**

**చాయ్‌పే చర్చ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు మాధవ్**

విజయవాడ, సెప్టెంబర్5(సాక్ష్యం): జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అమరావతి రాజధాని ప్రాంతం బాగా దెబ్బతిన్నదని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాకతో అమరావతి రాజధాని ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఉద్ఘాటించారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి చెందుతుందని నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిలో వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. త్వరలోనే ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందడం అందరూ చూస్తారని చెప్పుకొచ్చారు. ప్రజలు కూడా



ఆలోచనలు చేయాలని సూచించారు. అరాచక పాలన కావాలా.. అభివృద్ధి పాలన కావాలా అనే చర్చ పెట్టాలని కోరారు. ఎవరి హయాంలో ఈ దేశానికి, రాష్ట్రానికి మంచి జరిగిందో మీరే ఆలోచించాలని సూచించారు. ఆత్మ నిర్భర్ భారత్ కోసం అందరం కలిసి అడుగులు వేద్దామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. శుక్రవారం కృష్ణలంక సత్యంగారి హోటల్ సెంటర్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను మాధవ్ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరుపై తమ అభిప్రాయాలను ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడారు. అనేక ఆలోచనలు, చర్చల ద్వారా ఎలాంటి సమస్యకు ఆయినా పరిష్కారం దొరుకుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల నాడీ, వారి సమస్యలను తెలుసుకునేందుకు తాము చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటు–న్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలు, అక్కడి విశిష్టతను గుర్తించి వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం. టీ– తాగుతూ... ప్రజల ఆలోచనలు, కూటమి ప్రభుత్వం ఏం చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలను తెలుసుకుంటు–న్నాం. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో కూడా చెబితే సూచనలు స్వీకరిస్తాం. ప్రజలను నేరుగా కలిసి వారి అభిప్రాయాలను, వారి ఆలోచనలు, సూచనలు తెలుసుకోవడం ద్వారా ఆ ప్రాంతానికి, రాష్ట్రానికి ఇంకా మంచి చేసే అవకాశం ఉంటుంది. జీఎస్టీ పన్నులు తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉపశమనం కలిగించారు. నిత్యావసర వస్తువుల ధరలు బాగా తగ్గడం ద్వారా ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుంది. సిగరేట్, గుట్కా వంటి మత్తుపదార్థాలకు, లగ్జరీ కార్లకు మాత్రం నలభై శాతం పన్ను పెంచారు. ప్రధాని మోదీ ప్రజల మనిషి... ప్రజల మేలు కోసం ఎప్పుడూ ఆలోచనలు చేస్తారు. గత ఏడాది ఏపీకి పది లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. జాతీయ రహదారుల కనెక్టివిటి, రైలు మార్గాల పెంపుతో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటు–ంది. విజయవాడ, గుంటూరు, తెనాలి, అమరావతిలను కలుపుతూ ఓఆర్ఆర్ నిర్మాణం జరుగుతోంది. అన్ని రకాల పరిశ్రమలు ఏపీలో ఏర్పాటు– అవుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరుగుతున్నాయి. 75 వసంతాల స్వాతంత్ర్య కాలంలో ఎంతో పురోగతి సాధించాం. వచ్చే పాతికేళ్లల్లో ప్రపంచంలో మన భారతదేశం మొదటి స్థానంలో ఉండాలనేది మన లక్ష్యం. మన ప్రాంతాల్లో తయారయ్యే ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. మళ్లీ దేశ వ్యాప్తంగా స్వదేశీ ఉద్యమం ప్రారంభం కావాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

## గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కూతురు బండారి విజయలక్ష్మీ




**సికింద్రాబాద్, సెప్టెంబర్ 5(సాక్ష్యం)....** సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కూతురు, బిజెపి నాయకురాలు బండారి విజయలక్ష్మి హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కనకట్ల హరి, అంబాల రాజేశ్వరరావు, గర్ష మోహన్, ఆకుల సాయి, నికిత్,ఆకుల భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్‌టి కాలనీలో డ్రైనేజీ సీసీరోడ్ల నిర్మాణానికి కృషి: కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**సికింద్రాబాద్, అక్టోబర్ 5 (సాక్ష్యం)..** వీఎస్టీ కాలనీలో డ్రైనేజీ సమస్యలపై కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శుక్రవారం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు డ్రైనేజీలలోని మట్టి తీయడం లేదని కార్పొరేటర్ కు ఫిర్యాదు చేశారు. అలాగే రేణుక ఎల్లమ్మ గుడి ముందు వీధి, పక్క వీధిలలో తొందరగా డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరడం జరిగింది. డ్రైనేజీలు తొందరలోనే ప్రారంభిస్తామని అలాగే సిమెంటు రోడ్లు కూడా ఇదివరకే మంజూరైనవి తిరిగి కొత్త బడ్జెట్ వేయడం జరిగిందని తొందర్లోనే రోడ్లు కూడా వేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, సివరేజ్ సూపర్వైజర్ రాకేష్ కాలనీవాసులు జాన్ వెస్లీ, సుగుణాకర్ రావు, వాసు, రోహిత్, బారస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్




**సికింద్రాబాద్, సెప్టెంబర్ 5 (సాక్ష్యం)...**గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పలు చోట్లలో నిర్వహించిన అన్నదాన, నిమజ్జన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్. వి నగర్ కాలనీ,మణికంఠ యూత్ అసోసియేషన్,మర్రిగూడెం, కె ఎల్ రెడ్డి నగర్,శివాజీ సోల్జర్స్,బిర్లా మందిర్,రాజీవ్ గృహకల్ప,ఎఫ్.సి.ఐ తదితర ప్రాంతాల్లో ఆయన వేడుకల్లో పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ 8వ వార్డులో బాలగణపతి నిమజ్జనోత్సవం




**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట హనుమాన్ నగర్ ఎనిమిదవ వార్డ్ కాలనీలో అంగరంగ వైభవంగా విగ్నేశ్వరుని నిమజ్జనం నవరాత్రులు పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు కోలాటాలతో చిన్నపిల్లలు ఆట పాటలతో నిమజ్జనం చేశారు మమ్మల్ని చల్లంగా చూడు తండ్రి అని భక్తులు వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మరియు భక్తులు చిన్నపిల్లలు మహిళలు సభ్యులు ప్రజలు కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సెప్టెంబరు 7న సంపూర్ణ చంద్రగ్రహణం

– దూపదీప నైవేద్య అర్చక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు లక్ష్మీకాంత చార్యులు



**పెబ్బేరు సెప్టెంబర్ 0 5 (సాక్ష్యం)** ఈ నెల 7న భాద్రపద శుద్ధ పూర్ణమ ఆదివారం, పూర్వాభాద్ర నక్షత్రం, కుంభరాశిలో సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుందని, చరిత్రలో ఎప్పుడూ లేనంతగా 3 గంటల పాటు గ్రహణం ఏర్పడబోతుందని దూపదీప నైవేద్య అర్చక సంఘం(డీడీఎన్ఎస్) వనపర్తి జిల్లా అధ్యక్షులు పి.వి. లక్ష్మీకాంత చార్యులు తెలిపారు. రాత్రి 9.55 గంటలకు ప్రారంభమై అర్ధరాత్రి 1.26 గంటలకు సమాప్తం అవుతుందని చెప్పారు. ఈ గ్రహణం ధనస్సు, కన్య, వృషభ, మేష రాశులకు శుభ ఫలితాలు గోచరిస్తున్నాయని, మకర, తుల, సింహ, మిథున, రాశులకు మధ్య ఫలితాలు, కుంభ, వృశ్చిక, కర్కాటక, మీన రాశులకు అశుభ ఫలితాలు గోచరిస్తున్నాయని తెలిపారు. కావున గ్రహణ అనంతరం శివ పూజ, అభిషేకాలు, దైవ దర్శనాలు ఆచరిస్తే శుభ పరిణామాలు చోటు చేసుకుంటాయని ఆయన చెప్పారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**పెబ్బేరు సెప్టెంబర్ 05 (సాక్ష్యం)** మున్సిపాలిటీ పరిధిలో మిలాద్-ఉన్-నబి (ముహమ్మద్ ప్రవక్త) పుట్టినరోజు సందర్భంగా ముస్లిం మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జామే మస్జిద్ లో అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూ డి మేఘారెడ్డి హాజరయ్యారు. ముస్లిం మైనార్టీ యూత్ అధ్యనంలో ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమే మస్జీద్ అధ్యక్షుడు ఎండి అప్సర్, మైనుద్దీన్, షబ్బీర్, మజీద్, షకీల్,ముస్తాక్, అతిఖ్ పాషా,ఆర్టీఓ బాషా, అబ్దుల్ ఖాదర్, భద్రు, అసద్, గౌస్, ఇక్బాల్, సద్దాం, షకీల్, నవల్, హలీం, జాకీర్, జునేత్, తదితరులు పాల్గొన్నారు.



# నాక్ నుంచి ఏ గ్రేడ్ సాధించిన నిజాం కాలేజ్




**సికింద్రాబాద్, సెప్టెంబర్ 5 (సాక్ష్యం)** నిజాం కాలేజ్, 137 సంవత్సరాల గర్వప్రదమైన వారసత్వంతో కూడిన ఒక ప్రతిష్టాత్మక సంస్థగా, తెలంగాణలో ఉన్నత విద్యా రంగాన్ని ముందంజలో నడిపిస్తోంది. అకాడమిక్ ఎక్సలెన్స్, సమగ్ర అభివృద్ధిపై బలమైన దృష్టి పెట్టి, కళాశాల భవిష్యత్తుకు సిద్ధమైన పట్టభద్రులు మరియు సామాజిక బాధ్యతగల పౌరులను రూపొందించడంలో ముందుంటోంది. తాజా విజయాలలో, నిజాం కాలేజ్ నాక్ నుంచి 'ఏ గ్రేడ్ సర్టిఫికేట్ పొందింది. దోస్త్ ద్వారా 97.4 శాతం ప్రవేశాలతో రాష్ట్రంలో అత్యధిక రేటు సాధించింది. 2025 నైరఫ్ ఇండియా ర్యాంకింగ్స్‌లో కాలేజ్ విభాగంలో 101%-%150 రేంజ్‌లో నిలిచింది, ఇది తెలంగాణలో ఈ గుర్తింపును పొందిన ఏకైక కళాశాల. కళాశాల విద్యార్థుల విభిన్న రంగాల్లో గొప్ప విజయాలపై గర్వపడుతోంది. మా ఒక విద్యార్థి మహబూబాబాద్ జిల్లా గ్రామీణ తండాలలో అత్యుత్తమ సామాజిక సేవలకోసం 'ఇండియన్ ఐకాన్ అవార్డు'తో సత్కరించబడ్డాడు. అంతేకాక, 254 మంది విద్యార్థులు ప్రముఖ ఐ టి కంపెనీల్లో ఉద్యోగాలు సంపాదించగా, ఇది మా అకాడమిక్ ప్లేస్మెంట్ కార్యక్రమాల సమర్థతకు చిహ్నం. అదేవిధంగా, హైదరాబాదు విశ్వవిద్యాలయం, ఐ ఎస్ సి బెంగళూరు, ముంబైలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసర్చ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో అనేక మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. ఈ మైలురాళ్లు మా ఫ్యాకల్టీ సభ్యుల అంకితభావం మరియు మార్గదర్శకత్వం వల్ల సాధ్యమైనవి, వారు విద్యార్థుల లక్ష్యాలను సాధించడంలో నిరంతరం మద్దతు ఇస్తున్నారు. కళాశాలలో రెండు సక్రియ ఎన్సిసి గ్రూపులు ఉన్నాయి, సుమారు 150 క్యాడెట్స్‌తో కూడినవి. ఈ విద్యార్థులు పాఠ్యేతర మరియు సామాజిక అవగాహనా కార్యక్రమాలలో తరచుగా పాల్గొంటున్నారు. ముఖ్యాంశంగా, 2025లో నిజాం కాలేజ్ నుండి మూడు ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్ రిపబ్లిక్ డే పరేడ్‌కు న్యూఢిల్లీకి ప్రతినిధులుగా ఎంపికయ్యారు. ఎన్ సీసీ యూనిట్ రాగింగ్ వ్యతిరేక, ఓటర్ల అవగాహన, స్వచ్ఛ భారత్ అభియాన్ వంటి ప్రచారాలను విజయవంతంగా నిర్వహించి క్యాడెట్స్‌లో అనుశాసనం, సేవ, దేశభక్తి మన్నింపు పెంచింది. అటు పోలికగా, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ పనితీరు కూడా అభినందనీయంగా ఉంది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హరి హర కళాభవన్లో నిర్వహించిన క్యాన్సర్ అవగాహనా కార్యక్రమంలో పాల్గొని ప్రథమ స్థానం సాధించారు. అదనంగా, వారు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన అనేక రాష్ట్ర స్థాయి కార్యక్రమాల్లో పాల్గొని కళాశాల సామాజిక బాధ్యత మరియు కమ్యూనిటీ సేవకు ప్రతిబద్ధతను ప్రతిపాదిస్తున్నారు. భవిష్యత్తుని చూశప్పుడు, నిజాం కాలేజ్ తెలంగాణలోనే కాక దక్షిణ భారతదేశంలో అగ్రగామి సంస్థగా ఎదగడానికి సిద్ధంగా ఉంది. బలమైన మౌలిక సదుపాయాలు, అకాడమిక్ మెరుగుదల, సమగ్ర వాతావరణంతో కళాశాల విభిన్న విద్యార్థి జనాభాకు అవసరాలు తీర్చడానికి సన్నద్ధంగా ఉంది. ముఖ్యంగా, నమోదు చేసుకున్న విద్యార్థుల్లో 60-70 శాతం మంది అమ్మాయిలు ఉండటం, మహిళల విద్యాభివృద్ధి, సాధికారతలో కళాశాల పాత్రను స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. ఈ విజయాలు సాధ్యంకాలేవి కాకపోయేవి ఉస్మానియా యూనివర్సిటీ వైస్-చాన్సలర్ ప్రొ. ఎం. కుమార్, ప్రో.జి. నరేష్ రెడ్డి రిజిస్ట్రార్, అండ్ వివిస్డీకివారి బృందం సపోర్ట్ దూరదృష్టి నాయకత్వం. కళాశాల నిరంతర విజయం విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులు, అలుమ్నై అసోసియేషన్ సభ్యులు, అన్ని విభాగాల నాన్-టీచింగ్ సిబ్బంది అంకితభావ మద్దతు వల్లనే సాధ్యమవుతోంది. వారి కలిసిన కట్టుబాటే సంస్థను ముందుకు తీసుకెళ్తోంది మరియు అత్యున్నత స్థాయి వారసత్వాన్ని కొనసాగిస్తోంది. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ.వి. రాజశేఖర్ వైస్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ హాస్టల్స్ , అకాడమిక్ కోఆర్డినేటర్, కోఆర్డినేటర్, పరీక్షల నియంత్రణాధికారి, విద్యార్థి వ్యవహారాల డీన్, ఎన్ సీసీ కోఆర్డినేటర్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్, ప్రజా సంబంధాల అధికారి, కళాశాలలోని అన్ని విభాగాల హెడ్స్ వారి పూర్తి మద్దతు మరియు సంస్థ విజయానికి చేసిన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నిజాం కాలేజ్ విద్య, సమాజ సేవ, యువత సాధికారతలో అగ్రగామిగా ఉండేందుకు కట్టుబడి ఉంది మరియు రేపటి నాయకులను తయారుచేస్తూనే ఉంటుంది.

## ప్రజాస్వామ్య అభివృద్ధికి జర్నలిస్టుల కృషి ఎంతో అవసరం

– జడ్చర్ల ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం చేసిన ఉపాధ్యాయ సంఘం (తపస్)

– తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు సునీల్ కుమార్



**జడ్చర్ల, సెప్టెంబర్ 05, సాక్ష్యం న్యూస్** ప్రజాస్వామ్య బలపాటుకు జర్నలిస్టుల కృషి ఎంతో అవసరమని, వారు కేవలం వార్తలకే పరిమితం కాకుండా సమాజ మార్పు కోసం నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (%ూఖూ%) మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సునీల్ కుమార్, గడ్డం బాబు నాయుడు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అధ్యక్షులుగా ఎన్నికైన కృష్ణ మూడు దశాబ్దాలుగా ఈ వృత్తిలో రాణిస్తున్నారని, ఎంతో కష్టనష్టాలకోర్చి ముందుకు సాగే బరువైన బాధ్యత గల వృత్తే జర్నలిస్టు వృత్తి అని అన్నారు. జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టేవారే కాకుండా, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వంతెనలుగా నిలుస్తారు. వారి పాత్ర సమాజంలో మార్పును తీసుకువచ్చే శక్తిగా ఉంటుంది. నిజాయితీ, ధైర్యంతో పనిచేసే జర్నలిస్టుల వలనే ప్రజాస్వామ్యం బలపడుతుంది" అని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి. కృష్ణ, ఉపాధ్యక్షుడు తెలుగు శేఖర్, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, సంయుక్త కార్యదర్శి మల్లేష్, కోశాధికారి ప్రభాకర్, ఈసీ మెంబర్లు సీనియర్ జర్నలిస్టు తాంబూలం శ్రీనివాస్, కిరణ్మై లను శాలువా పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మధుసూదన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, కృష్ణ గౌడ్, ఎలకంటి భాస్కర్, రవీందర్, రామనాథం, రాజు, నరేష్, సతీష్, శ్రీను, శ్రీనివాసులు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లపై కమిషన్ల వ్యవస్థను అరికట్టాలి

కొనుగోలు దారులు స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలి – గద్వాల వర్తక వ్యాపారుల డిమాండ్



**గద్వాల సెప్టెంబర్ 05 (సాక్ష్యం)** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంతో పాటు పలు మండల కేంద్రాల్లో వున్న వర్తక వ్యాపారులు విక్రయిస్తున్న వివిధ వస్తువులపై కమీషన్ల కకృత్తిని అరికట్టాలని,కస్టమర్లకు నాణ్యమైన వస్తువులను విక్రయించాలని, కొనుగోలు దారులు స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలనీ గద్వాల వర్తక వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మాస్టర్ శ్రీహరి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అక్షయ బ్యాంకెట్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వర్తక వ్యాపారులు మాట్లాడుతూ, మార్వాడీలు గో బ్యాక్ మా నినాదం కాదని,వారిని ఎప్పుడూ కూడా సోదబవంతో చూశామని వారన్నారు. వేరే రాష్ట్రం నుండి వచ్చి మన ప్రాంతంలో వ్యాపారాలు చేసే వారు రోజు రోజుకు పెరుగుతున్నారని,ఇది ఇలాగే కొనసాగితే స్థానిక వ్యాపారులు ఉనికి కోల్పోయే ప్రమాదం వుందన్నారు. కాబట్టి ఇప్పటి వరకు వచ్చినవారు చాలని,వ్యాపారం కోసం ఇకపై మన ప్రాంతానికి కొత్త వారు రాకుండా చూడాలని వారు కోరారు. ప్రభుత్వం కూడా తెలంగాణ వ్యాప్తంగా స్థానిక వ్యాపారులకు ప్రాధాన్యత కల్పించాలని,స్థానికులకు వ్యాపార అవకాశాలు 80 శాతం కల్పించి,ఇతర రాష్ట్రాల వారికి 20 శాతం అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల వ్యాపారులు విస్తృతంగా పెరుగుతున్నారని,ఇది ఇలాగే కొనసాగితే తెలంగాణ ప్రాంత వ్యాపారులు వలసలు వెళ్లే పరిస్థితులు నెలకొంటాయన్నారు. మన నీళ్ళు,నిధులు, నియామకాలు మనకే కావాలని పోరాడి తెచ్చుకున్న మన తెలంగాణలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువత ఉపాధి కోసం వివిధ వ్యాపారాలను నెలకొల్పుతున్నారని,ప్రభుత్వం ఇతర రాష్ట్రాల వ్యాపారులను క్రమబద్ధీకరన చేసి స్థానిక యువత వ్యాపారులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. హైదరాబాదు లాంటి పెద్ద నగరాలలో కోటి,హ్యాబిట్స్,ఉస్మాన్ గంజ్,బేగం బజార్,ట్రూప్ బజార్ లాంటి ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల వారి వ్యాపార సంస్థలే ఎక్కువగా ఉన్నాయన్నారు. అదేవిధంగా మన ప్రాంతంలో కూడా ఇతర రాష్ట్రాల వ్యాపారులు రోజు రోజుకు పెరుగుతున్నారని వారు అమ్మే వస్తువులలో నాణ్యమైన మొదటి రకం కంటే నాణ్యత లేని రెండవ రకం వస్తువుకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి తక్కువ రేట్లకు కస్టమర్లకు అంటగడుతున్నారని అన్నారు. దీంతో నాణ్యమైన మొదటి రకం వస్తువులను అమ్మే వ్యాపారులు రెండవ రకం ధరకు ఆ వస్తువును అమ్మలేక పోతున్నామని,మార్కెట్లో రెండవ రకం వస్తువుల విక్రయాలను అరికట్టాలని డిమాండు చేశారు. రెండవ రకం నాణ్యతలేనీ చౌకధర వస్తువుల వల్ల నాణ్యమైన వస్తువులను అమ్మే మాకు,రెండవ రకం కొనుగోలు చేసే కస్టమర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందనీ తెలిపారు. సంపాదనే ధ్యేయం కాకుండా కస్టమర్ల అవసరాలను,వారి శ్రేయస్సును కూడా చూడాల్సిన బాధ్యత వ్యాపారులకు ఉండాలని వారన్నారు. పది సంవత్సరాల క్రితం కమీషన్ల సంస్కృతి లేదని,ఇతర రాష్ట్రాల వ్యాపారులు వచ్చినప్పటి నుండి కమీషన్ల సంస్కృతి నెలకొందని,ఈ కల్తీ వ్యాపారంలో జరుగుతున్న కమీషన్ల సంస్కృతిని అరికట్టి స్థానిక వ్యాపారులకు,కస్టమర్లకు మేలు చేకూరేలా అధికారులు,రాజకీయ నాయకులు,స్థానికులు అందరూ సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి వి.శ్రీనివాసులు ఆచారి,ఉపాధ్యక్షులు చల్లా శ్రీధర్,సహాయ కార్యదర్శి విష్ణు ఆచారి,సభ్యులు మధు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

– బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య – కొల్లాపూర్ నియోజక వర్గ కన్వీనర్ మేకల శ్రీనివాసులు

– చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గ కురుమయ్య – మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ



**చిన్నంబావి, మండలం సెప్టెంబర్ 5 (సాక్ష్యం):** చిన్నంబావి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బొగ్గ కురుమయ్య ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేసి పూలమాలతో అలంకరించారు. ఈ సందర్భంగా మండల వాల్మీకి చౌరస్తా దగ్గర పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, కొల్లాపూర్ నియోజకవర్గ కన్వీనర్ మేకల శ్రీనివాసులు యాదవ్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం తీసుకున్న కీలక నిర్ణయాలు సానుకూల ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా జీవిత మరియు ఆరోగ్య బీమా ప్రీమియంపై జిఎస్టి రద్దు చేసి ప్రతి ఒక్కరికి ఆరోగ్య, ఆర్థిక భద్రత అందుబాటులోకి తీసుకువచ్చారని అభినందించారు. అలాగే పాలు, పండ్లు, పాఠశాల సామగ్రి, వ్యవసాయ పరికరాలు, ఎరువులు వంటి అవసరమైన వస్తువులపై జిఎస్టి 0% నుండి 5%కు తగ్గించడం విద్యార్థులకు, రైతులకు గొప్ప ఉపశమనంగా మారిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు ఉగ్ర నరసింహ, మేకల చెన్నయ్య, గణేష్ రెడ్డి, సంపత్ కుమార్, హిట్లర్ నరసింహ, తగరం మద్దిలేటి, వకీల్ బాలకృష్ణయ్య, మేకల కుర్మయ్యతో పాటు కార్యకర్తలు, గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## కనుల పండువగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం



బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 05 సాక్ష్యం న్యూస్ బీర్కూర్ మండలం తిమ్మాపూర్ తెలంగాణ తిరుమల దేవస్థానం లో శుక్రవారం శ్రీవారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. మాజీ జడ్పీటీసీ సభ్యుడు ద్రోణవల్లి సతీష్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ మహోత్సవా న్ని కనుల పండువగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ లక్ష్మీదేవి, గోదాదేవి సమేతంగా శ్రీవారికి మహోత్సవ కట్టుబాట్లతో కళ్యాణం జరిపించారు. అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలునిర్వహించగా, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి కళ్యాణా న్ని తిలకించి ఆధ్యాత్మిక ఆనందా న్ని పొందారు. మహోత్సవం అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, అప్పారావు, నర్సరాజు, మేనేజర్ విట్టల్, అర్చకులు నందకిషోర్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు. వేదుక ఆధ్యాత్మిక భక్తి శ్రద్ధలతో, భక్తుల సందడి మధ్య కనుల పండువగా సాగింది.

## అమీర్‌నగర్‌లో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ



కమ్మర్ పల్లి సెప్టెంబర్ 5, సాక్ష్యం న్యూస్ కమ్మర్పల్లి మండలం అమీర్‌నగర్ గ్రామంలో నూతన రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ చేశారు. ప్రభుత్వం మంజూరుచేసిన రేషన్ కార్డుల ఆధారంగా లబ్ధిదారుల కుటుంబాలకు సన్నబియ్యం అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కానూరి లింబాద్రి, మాట్లాడుతూ, పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని,లబ్ధిదారుల సంక్షేమమే తమకు ప్రాధాన్యమని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామంలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు,లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.పాల్గొన్నారు.

## నానో యూరియా పై అవగాహన కల్పించిన గోవింద్





ఇందల్వాయి మండల సాక్ష్యం న్యూస్ సెప్టెంబర్,5 ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ అధిక వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలించడం జరిగింది. జిల్లాలో నష్టపోయిన పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ ఈ ఓ సర్వే చేస్తున్నారు, ఆ రైతు వారి వివరాలను ప్రభుత్వానికి అందజేస్తా అని చెప్పడం జరిగింది. అలాగే ఎల్లారెడ్డిపల్లె గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము ని తనిఖీ చేసి రైతులకి నానో యూరియా పై అవగాహన కల్పించడం జరిగింది, నానో యూరియా వాడకం వలన పర్యావరణ పరిరక్షణ పోషక వినియోగ సామర్థ్యం పెరుగుతుంది, నేలకు పంట కి మేలు చేకూరుతుందని చెప్పడం జరిగింది. నానో యూరియా వాడడం వలన మొక్కకి నత్రజని సమర్థవంతంగా అందిస్తుందని, పంట దిగుబడి కి దోహద పడుతుందని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ రైతులు పాల్గొన్నారు.

### ఇందల్వాయి మండల కళ్యాణ లక్ష్మీ
## షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ: ఎమ్మెల్యే భూపతి రెడ్డి





ఇందల్వాయి మండల సాక్ష్యం న్యూస్ సెప్టెంబర్ 5 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన ఇద్దరికీ కాంగ్రెస్ కార్యకర్తలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు రావడం చాలా సంతోషమని ఎడపల్లి సాయిలు అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ గూపన్పల్లి బైపాస్ రోడ్డు ప్రక్కన గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయములో నిజామాబాద్ రూరల్ మండలాల కళ్యాణ లక్ష్మీ చెక్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది రూరల్ నియోజకవర్గ సుమారు 200 కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు అందులో ఇందల్వాయి మండలం 26 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో : ఇందల్వాయి మండల అధ్యక్షులు మోతాగిరి నవీన్ గౌడ్, మండలం ముఖ్య నాయకులు, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు నియోజకవర్గ లబ్ధిదారులు పాల్గొన్నారు.

### దేవుని కరుణ ఉందని
## మాజీ ఎంపీటీసీ చింతల కిషన్ ఆనందం



ఇందల్వాయి మండల సాక్ష్యం న్యూస్ సెప్టెంబర్, 5 ఇందల్వాయి మండల కేంద్రంలోని, తిరుమన్ పల్లి మాజీ ఎంపీటీసీ చింతల కిషన్, వినాయకుని దగ్గర లడ్డు నిమిత్తము లక్కీ డ్రా కూపన్, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా లక్కీ డ్రా కూపన్ రాయించడం జరిగింది ఈ సంవత్సరం లక్కీడ్రా లో నా పేరు రావడం చాలా సంతోషకరమని. ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మిట్టపల్లి పంతులు మాట్లాడుతూ. ఈ సంవత్సరం ఆయన కుటుంబానికి స్వామి కటాక్షాలు నిండుగా ఉన్నాయని. పంతులు చెప్పడమైనది దాంతో దంపతులు ఇద్దరు ఆనందం సంతోషంతో ఆ లడ్డును ఇంటికి తీసుకువెళ్లారు. పేదల పార్టీ వచ్చింది పేదలకు అండగా ఉంటి అవకాశం ఆ దేవుడే కల్పించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. కిషన్ దంపతులు. మిట్టపల్లి పంతులు పాల్గొన్నారు.

### తెలంగాణ విశ్వవిద్యాలయం
## ఆచార్య రాంబాబు గోపిశెట్టికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు







సిరికొండ: సెప్టెంబర్, 5 సాక్ష్యం న్యూస్ తెలంగాణవిశ్వవిద్యాలయం కామర్స్ విభాగం ఆచార్య రాంబాబు గోపిశెట్టికి తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు లభించింది.తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని శిల్పారామం లో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ యోగితా రానా అధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా,ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు ఆచార్య బాలకృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సంసమండలి సభ్యులు వివిధ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు అతిథులుగా హాజరై ఉపాధ్యాయ దినోత్సవం ప్రాధాన్యత గురించి ప్రసంగించినారు. అనంతరం తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనటువంటి ఆచార్య రాంబాబు గోపిశెట్టి ని శాలువా, మెమెంటో పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ప్రోత్సాహకంగా నగదు పారితోషకం పదివేల రూపాయలు అందజేసినారు. ఆచార్య రాంబాబు గోపిశెట్టి 28 సంవత్సరాల బోధన మరియు పరిశోధన అనుభవం కలిగినాడు. డీన్ %c% హెడ్, ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ అకడమిక్ పదవులతో పాటు ఎగ్జామినేషన్స్ విభాగంలో అడిషనల్ కంట్రోలర్గా, యూనివర్సిటీ హాస్టల్స్ ప్రిన్సిపల్ గా అడ్మినిస్ట్రేటివ్ పదవులలో పనిచేశారు.ఆచార్య రాంబాబు అనేక జాతీయ మరియు అంతర్జాతీయ సెమినార్లు మరియు వర్క్ షాపులను నిర్వహించాడు.ఆచార్య రాంబాబు ఎర్యవేక్షణలో నేటి వరకు. 13 మంది అభ్యర్థులకు పీహెచ్డీ డిగ్రీలు ప్రదానం చేశారు. ప్రస్తుతం 08 మంది పీహెచ్డీ అభ్యర్థులు తమ పరిశోధనను ఆచార్య రాంబాబు గారి పర్యవేక్షణలో కొనసాగిస్తున్నారు. ఆచార్య రాంబాబు అండర్-గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్-గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన అకౌంటింగ్, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్, బ్యాంకింగ్ లా అండ్ ప్రాక్టీస్, క్వాంటిటేటివ్ టెక్నిక్స్ మరియు టాక్సేషన్పై 15 పుస్తకాలను రచించారు.ఆచార్య రాంబాబు పరిశోధన ప్రచురణలలో ప్రసిద్ధ జాతీయ మరియు అంతర్జాతీయ జర్నల్స్లో సుమారు 85 పరిశోధనా వ్యాసాలు ఉన్నాయి.అతను 31 జాతీయ మరియు అంతర్జాతీయ సెమినార్లకుహాజరయ్యారు.వివిధ ప్రోగ్రామ్ లో ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్, మార్కెటింగ్ మేనేజ్మెంట్ మరియు అకౌంటింగ్పై విస్తృత ఉపన్యాసం చేసినారు.వివిధ సంస్థలు మరియు విశ్వవిద్యాలయాలు నిర్వహించే వివిధ రకాల రిఫ్రెషర్ కోర్సులు మరియు ఓరియంటేషన్ ప్రోగ్రామ్లకు అతను రిసోర్స్ పర్సన్గా కూడా ఆహ్వానించబడ్డాడు. అత్యంత పేదరికంలో పుట్టిన ఆచార్య రాంబాబు గోపిశెట్టి నిరంతరం కష్టపడుతూ, పారదర్శకంగా పరిపాలన కొనసాగిస్తూ, ఆదర్శవంతంగా ముందుకెళ్తున్నాడు.ఈ అవార్డు వచ్చిన సందర్భంగా ఆచార్య రాంబాబు గోపిశెట్టి గారికి ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంట చంద్రశేఖర్, కంట్రోలర్ ఆచార్య కె సంపత్ కుమార్, యూజీసీ డైరెక్టర్ డాక్టర్ ఆంజనేయులు కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ మామిడాల, తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పున్నయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్ బాబు ఉపాధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి డాక్టర్ ఆడికే నాగరాజు, పాత నాగరాజు, డాక్టర్ జమీల్ అహ్మద్ అన్ని శాఖల విభాగాధిపతులు టీచింగ్ నాన్ టీచింగ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. మరియు ఆచార్య రాంబాబు ఇ అవార్డు పొందిన సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ టి యాదగిరిరావుకు, రిజిస్టర్ ప్రొఫెసర్ ఎం యాదగిరి కి కృతజ్ఞతలు తెలిపారు.

### ఘనంగా సర్వేపల్లి
## రాధాకృష్ణ 137వ జయంతి



భీక్నూరు సెప్టెంబర్ 5 సాక్ష్యం న్యూస్ భిక్కనూరు మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 137 వ జయంతి వేడుకలను బీజేవీపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవీపి మండల ప్రెసిడెంట్ దేవుని భరత్ రాజ్,విజయ్, నితిన్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

### కామారెడ్డి జిల్లా
## మేనేజర్ తిరుపతి ఆకస్మిక తనిఖీ



బాన్సువాడ టౌన్ సాక్ష్యం న్యూస్ సెప్టెంబర్ 05. బాన్సువాడ డివిజన్లో కామారెడ్డి జిల్లా ఈయమ్ఈ ఆకస్మికంగా 108, 102, 1962 వాహనాలను తనిఖీ నిర్వహించారు. అన్ని అంబులెన్సుల యందు పరికరాలను తనిఖీ చేసారు. ఉద్యోగులకి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు ప్రసాద్, శివకుమార్, పుండరికం, రాజు, కమలాకర్, రమేష్, సుభాష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మీ
## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సిరికొండ :సెప్టెంబర్, 5 సాక్ష్యం న్యూస్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి. తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సిరికొండ మండలంలోని గడ్కోల్ 1 తూంపల్లి 1 కొండూర్4 న్యావనంది 2 చిన్న వాల్గోట్ 1 హుస్సేన్ నగర్ 2 తాళ్ల రామడుగు 2 రావుట్ల 1 సిరికొండ 2 పంది మడుగు 1 పెద్ద వాల్గోట్ 1 పోత్నూర్ 1. మండలంలో 19 షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారు రవి తెలిపారు. చెక్కులు తీసుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు ఉన్నారు.

## మోడీకి చిత్రపటానికి పాలాభిషేకం



సిరికొండ: సెప్టెంబర్, 5 సాక్ష్యం న్యూస్ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ బిల్లు తగ్గింపు నిర్ణయం తీసుకున్న సందర్భంగా సిరికొండ బిజెపి పార్టీ నాయకులు ఈరోజు మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు నోట్బుక్స్ రైతులకు ఆటోమొబైల్ రంగం ఇన్సూరెన్స్ రంగం 33 రకాల మందులపై జీరో జిఎస్టి వల్ల ప్రజలకు గొప్ప ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం సంజీవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాలవత్ రాజేందర్, మండల కిషోర్ మెర్గా అధ్యక్షుడు ప్రభాకర్, ధర్పల్లి మండల అధ్యక్షుడు మహిపాల్, కనగందుల గోపి, సుదర్శన్ రెడ్డి, సాయి గౌడ్, విజయేందర్ రెడ్డి, వినోద్, శ్రీనివాస్, రాకేష్, లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## జోయలుక్కాస్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం



ఎడపల్లి సెప్టెంబర్ 05 సాక్ష్యం న్యూస్ గురువు లేనిదే విద్య లేదు, గురుభక్తి కలిగి ఉన్నప్పుడే శిష్యులు ఉన్నతమైన వృత్తి, హోదాలో ఉండగలుగుతారని శ్రీ మాధవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెపూల సురేష్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ మాధవి పాఠశాలలో జోయలుక్కాస్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని ఉపాధ్యాయినులను పూల మాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ మన దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ముందుగా తల్లిదండ్రులు తర్వాత గురువులను పూజించాలని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే గురువులు వారికి విద్యాబుద్ధులు నేర్పి మంచి భవిష్యత్తును అందిస్తారని అన్నారు.అనంతరం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో జోయలుక్కాస్ నిజామాబాద్ బృందం, పాఠశాల కరస్పాండెంట్ మాధవి, ఉపాధ్యాయినిలు జయ శ్రీ, స్వప్న, వెంకటలక్ష్మి, జయ, అమృత, సారిక, జ్యోతి, అపూర్వ, జమున, విజయ లక్ష్మి, లత్మశ్రీ లు పాల్గొన్నారు.

## కారుపై గణేష్ శోభాయాత్ర





సిరికొండ: సెప్టెంబర్, 5 సాక్ష్యం న్యూస్ సిరికొండ మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కారుపై గణేశుని శోభాయాత్ర నిర్వహించారు. సిరికొండ మండల కేంద్రంలో గల అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గురువారం ఎస్సై జె రామకృష్ణ కొబ్బరికాయ కొట్టి గణేష్ యాత్రను ప్రారంభించారు. యూత్ ఆధ్వర్యంలో గణపతి నిమజ్జనం నిర్వహించారు అలంకరించి డప్పు వాయిద్యాలతో శోభాయాత్ర నిర్వహించారు అనంతరం ఎల్లమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ.. డీజే సౌండ్ పెట్టకుండా సాంప్రదాయంగా డప్పు వాయిద్యాలతో నిమజ్జనం చేసుకోవాలని యూత్ సభ్యులు గ్రామ ప్రజలకు తెలిపారు. శోభాయాత్ర చూసిన కొందరు మండల ప్రజలకు ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులైన రావుట్ల అజయ్ రావుట్ల బన్నీ తూర్పు సోమిత్ అయినాల రాకేష్, దుబ్బాక రాజు, చిట్యాల క్రాంతి, కానపురం సంపత్, రావుట్ల బోర్రన్న, రావుట్ల నాగేష్, తూర్పు రాములు, తదితరులు శోభాయాత్రలో పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో వినాయక
## శోభాయాత్రను నిర్వహించాలి: ఎస్సై ముత్యాల రమ



ఎడపల్లి సెప్టెంబర్ 05 సాక్ష్యం న్యూస్ ఎడపల్లి మండల కేంద్రంలోని సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ ను మండపం నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. గణేష్ నిమజ్జన సన్నాహక సమావేశానికి ఎస్సై హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. గణేష్ మండపాల నిర్వాహకులు శోభాయాత్రతో పాటు నిమజ్జన కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఏలాంటి ఘర్షణలకు తావివ్వకుండా సోదర భావంతో ఐక్యతగా ఉండి నిమజ్జన కార్యక్రమాలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్, రెడ్ క్రాస్ సొసైటీ ఎడపల్లి మండల అధ్యక్షులు మల్లెపూల శ్రీనివాస్, నాయకులు లక్ష్మణ్ గౌడ్,మండపాల నిర్వాహకులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.




# ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా తొలి వన్డే సిరీస్ విజయం

## 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా గెలుపు

దక్షిణాఫ్రికా జట్టు ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించింది. 27 సంవత్సరాలలో తొలిసారిగా, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్ గడ్డపై వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. టెంబా బావుమా కెప్టెన్సీలో దక్షిణాఫ్రికా జట్టు ఈ గొప్ప ఘనతను సాధించింది. లార్డ్స్‌లోని చారిత్రాత్మక మైదానంలో జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్‌ను 5 పరుగుల తేడాతో ఓడించి ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. దీంతో, దక్షిణాఫ్రికా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌ను దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుచుకుంది. 1998 తర్వాత ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా సాధించిన తొలి వన్డే సిరీస్ విజయం ఇది. 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఇంగ్లాండ్ గడ్డపై దక్షిణాఫ్రికా ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ను గెలుచుకోవడానికి నాయకత్వం వహించిన కెప్టెన్‌గా టెంబా బావుమా ఇప్పుడు నిలిచాడు. దక్షిణాఫ్రికా చివరిసారిగా 1998లో ఆడమ్ హెూలియోకే జట్టును 2-1 తేడాతో ఓడించి ఇంగ్లాండ్‌లో వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ ప్రస్తుత విజయానికి ముందు ఆ జట్టు 2008, 2012, 2017, 2022లో ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వన్డే సిరీస్‌లను కోల్పోయారు.మే 1998లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లాండ్ 2-1 తేడాతో గెలుచుకుంది. ఆ సిరీస్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లను దక్షిణాఫ్రికా గెలుచుకుంది. ఆ తర్వాత చివరి మ్యాచ్‌ను ఏడు వికెట్ల తేడాతో గెలుచుకోవడం ద్వారా ఇంగ్లాండ్ తన గౌరవాన్ని కాపాడుకుంది. ఇంగ్లాండ్ జట్టు మరోసారి దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను తన సొంత మైదానంలో కోల్పోయింది. ఇప్పుడు సిరీస్‌లోని మూడవ మ్యాచ్‌ను గెలవడం ద్వారా తన గౌరవాన్ని కాపాడుకునే అవకాశం ఉంది. సిరీస్‌లోని చివరి మ్యాచ్ సెప్టెంబర్ 7న సౌతాంప్టన్‌లో జరుగుతుంది.గురువారం రాత్రి లండన్‌లో ముగిసిన రెండో వన్డే మ్యాచ్ గురించి మాట్లాడుకుంటే, టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా జట్టు 8 వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. ఐడెన్ మార్క్రామ్, ర్యాన్ రికెల్టన్ జట్టుకు గొప్ప ఆరంభాన్ని ఇచ్చారు. ఇద్దరు బ్యాట్స్‌మెన్‌ల మధ్య 13.1 ఓవర్లలో 73 పరుగుల భాగస్వామ్యం ఉంది. రికెల్టన్ 33 బంతుల్లో 35 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ టెంబా బావుమా కేవలం నాలుగు పరుగులు చేసి ఔటయ్యాడు. ఐడెన్ మార్క్రామ్ 64 బంతుల్లో ఒక సిక్స్, ఆరు ఫోర్ల సహాయంతో 49 పరుగులు చేశాడు. గొప్ప ఆరంభం ఉన్నప్పటికీ, దక్షిణాఫ్రికా జట్టు 19 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 93 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక్కడి నుంచి మాథ్యూ బ్రీట్జ్కే ట్రిస్టన్ స్టబ్స్‌తో కలిసి నాల్గవ వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం ద్వారా జట్టును బలమైన స్థితిలో ఉంచాడు. బ్రీట్జ్కే 77 బంతుల్లో 85 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. అతని ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లు, ఏడు ఫోర్లు ఉన్నాయి. దీంతో పాటు, స్టబ్స్ 58 పరుగులు సాధించగా, డెవాల్డ్ బ్రెవిస్ 42 పరుగులు జట్టు ఖాతాలోకి చేర్చాడు. ఇంగ్లాండ్ తరపున జోఫ్రా ఆర్చర్ అత్యధికంగా నాలుగు వికెట్లు పడగొట్టగా, ఆదిల్ రషీద్ రెండు విజయాలు సాధించాడు. వీటితో పాటు, జాకబ్ బెథెల్ ఒక వికెట్ తీశాడు. దీనికి ప్రతిస్పందనగా, ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 325 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆతిథ్య జట్టు తరపున జోస్ బట్లర్, జో రూట్ 61-61 పరుగులు సాధించగా, జాకబ్ బెథెల్ 58 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను గెలిపించలేకపోయాడు. దక్షిణాఫ్రికా తరపున నాంద్రే బర్గర్ మూడు వికెట్లు పడగొట్టాడు. కేశవ్ మహారాజ్ రెండు విజయాలు సాధించాడు.

# హార్దిక్ పాండ్య ఓ అరుదైన రికార్డు సాధించే ఛాన్స్

2025 ఆసియా కప్ టోర్నమెంట్ మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానుంది. దుబాయ్ వేదికగా టీ20 ఫార్మాట్‌లో ఈ టోర్నీ జరగనుంది. సెప్టెంబర్ 10న భారత్ తమ తొలి మ్యాచ్‌లో యుఏఈతో తలపడనుంది. అయితే ఈ టోర్నీలో టీమ్‌ఇండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య ఓ అరుదైన రికార్డు సాధించే ఛాన్స్ ఉంది. ఆ ఘనత అందుకుంటే భారత తొలి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. హార్దిక్ పాండ్య 2016లో టీ20తోనే అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి 9ఏళ్లుగా భారత జట్టులో కీలక ప్లేయర్‌గా రాణిస్తున్నాడు. బ్యాటుతోపాటు, బంతితోనూ అద్భుతాలు సృష్టించి టీమ్‌ఇండియా అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అలా ఇప్పటిదాకా అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో 114 మ్యాచ్‌ల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో ఇప్పటిదాకా 1812 పరుగులు చేశాడు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే బౌలింగ్‌లో 94 వికెట్లు పడగొట్టాడు.ఐపీఎల్ తర్వాత దాదాపు మూడు నెలల తర్వాత హార్దిక్ పాండ్య బరిలోకి దిగనున్నాడు. ఆసియా కప్‌లో కీలక ఆల్‌రౌండర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. ఈ క్రమంలోనే పాండ్యను ఓ అరుదైన రికార్డు ఊరిస్తోంది. ఈ టోర్నీలోనే ఆ ఘనత అందుకునే అవకాశం ఉంది. పాండ్య ఇంకో 6 వికెట్లు పడగొడితే 100 టీ20 వికెట్లు పూర్తి చేసుకుంటాడు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో భారత్ తరఫున 1000 పరుగులు, 100 వికెట్లు పూర్తి చేసిన ఏకైక క్రికెటర్‌గా రికార్డుల్లోకెక్కుతాడు. ఇదివరకు భారత్ నుంచి ఏ క్రికెటర్ కూడా టీ20ల్లో ఈ ఘనత సాధించలేదు. కానీ అరంగేట్రం చేసిన తొమ్మిదేళ్లకే చరిత్ర సృష్టించే అవకాశం పాండ్య ముంగిట ఉంది.పాండ్య ఈ ఘనత అందుకుంటే, ప్రపంచంలో ఈ రికార్డు సాధించిన మూడో క్రికెటర్‌గానూ నిలుస్తాడు. ఇంటర్నేషనల్ టీ20ల్లో ఇప్పటివరకు బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబ్ అల్ హసన్, ఆఫ్గానిస్థాన్ ఆల్‌రౌండర్ మహ్మద్ నబీ మాత్రమే 1000ం పరుగులతోపాటు, 100ం వికెట్లు పడగొట్టిన ప్లేయర్లుగా ఉన్నారు. దీంతో పాండ్య 100 వికెట్ల మైలురాయి అందుకోగానే, ప్రపంచంలోనే ఇంతటి అరుదైన ఘనత సాధించిన మూడో క్రికెటర్‌గా రికార్డు సృష్టిస్తాడు. కాదా, ఈ టోర్నీలో టీమ్‌ఇండియా లీగ్, సూపర్ 4 స్టేజ్‌లో కలిసి ఐదు మ్యాచ్‌లు ఆడే ఛాన్స్ ఉంది. సెమీస్, ఫైనల్‌కు చేరుకుంటే ఇంకా ఎక్కువ మ్యాచ్‌లు ఆడుతుంది. అయితే ఈ రికార్డుకు పాండ్య కేవలం 6 వికెట్ల దూరంలోనే ఉన్నాడు. దీంతో ఆరు వికెట్లు పడగొట్టడం పాండ్యకు పెద్ద కష్టమేమీ కాదు. అందుకే ఈ టోర్నీలోనే హార్దిక్ ఈ ఘనత సాధించే ఛాన్స్ ఉంది. ఆసియా కప్ టోర్నీలో పాల్గొనేందుకు టీమ్‌ఇండియా ప్లేయర్లు ఇప్పటికే యూఏఈ చేరుకోగా, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హారిక్ గురువారం యూఏఈ బయల్దేరారు. ఈ ఇద్దరూ ముంబయి ఎయిర్‌పోర్టులో కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.





## ముగ్గురు ఆటగాళ్ల ఆడటంపై

# ఆందోళన

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ కోసం ఎనిమిది దేశాలు తమ జట్లను ప్రకటించాయి. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈసారి టీమ్ ఇండియా ఆసియా కప్ ఆడనుంది. ఈ టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది, అయితే ఆసియా కప్‌కు ముందు టీమ్ ఇండియాలో ఉన్న ముగ్గురు ఆటగాళ్లు పెద్ద ఆందోళన కలిగిస్తున్నారు.

సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ భారత్‌కు అనుకూలంగా ఉంది. సూర్యకుమార్ కెప్టెన్సీలో టీమ్ ఇండియా 22 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడగా, 17 మ్యాచ్‌ల్లో గెలిచి, 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. అయితే, ఈ సమయంలో సూర్యకుమార్ యాదవ్ బ్యాట్‌తో పరుగులు సాధించలేకపోయారు. సూర్యకుమార్ యాదవ్ 22 మ్యాచ్‌ల్లో 26.57 సగటుతో 558 పరుగులు చేశాడు, ఇందులో ఒక సెంచరీ, నాలుగు అర్ధ సెంచరీలు ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా లేనప్పుడు, టీ20 ఇంటర్నేషనల్‌లో అతని గణాంకాలు అద్భుతంగా ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ 61 మ్యాచ్‌ల్లో 43.40 సగటుతో 2040 పరుగులు చేశాడు. కెప్టెన్సీకి ముందు సూర్య మూడు సెంచరీలు, 17 అర్ధ సెంచరీలు సాధించాడు. టీ20లలో సూర్యకుమార్ యాదవ్ సగటు 43.40 నుంచి 26.57కి తగ్గింది. ఆసియా కప్‌లో జట్టు విజయం సాధించాలంటే సూర్య బ్యాట్‌తోనూ అద్భుతాలు చేయాల్సి ఉంటుంది.రింకూ సింగ్ ఇప్పటివరకు టీమ్ ఇండియా తరపున 33 టీ20 మ్యాచ్‌లు ఆడగా, అందులో 24 సార్లు బ్యాటింగ్ చేసే అవకాశం వచ్చింది.. బ్యాటింగ్ చేస్తూ 11 సార్లు నాటౌట్‌గా నిలిచాడు. రింకూ టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఇప్పటివరకు 42 సగటుతో 546 పరుగులు చేశాడు. కానీ రింకూ సింగ్ గత రెండు సిరీస్‌లలో పెద్దగా రాణించలేదు. దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో రింకూకు రెండు మ్యాచ్‌ల్లో బ్యాటింగ్ చేసే అవకాశం లభించింది, అయితే రింకూ ఈ రెండు మ్యాచ్‌ల్లో కేవలం 17 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆ తర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో రింకూ రెండు మ్యాచ్‌ల్లో 39 పరుగులు చేశాడు. రింకూ బ్యాట్‌తో ఇప్పుడు ఉత్తరప్రదేశ్ టీ20 లీగ్ లో పరుగులు చేశాడు, అయితే ఇప్పుడు ఆసియా కప్‌లో ఈ ఆటగాడి ఫామ్‌పై అందరి దృష్టి ఉంది. సంజు శామ్సన్ కేరళ క్రికెట్ లీగ్ లో మంచి ఫామ్‌లో కనిపించాడు. సంజు టీ20లలో భారత్ తరపున ఓపెనింగ్ చేస్తున్నాడు, అయితే ఇప్పుడు ఆసియా కప్ కోసం టీ20 జట్టులోకి శుభ్‌మన్ గిల్ ఎంట్రీ ఇచ్చాడు. గిల్ ప్లేయింగ్ ఎలెవన్ లో భాగం కావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో సంజు సామ్సన్ జట్టులో స్థానం సంపాదించడం కష్టం. కానీ శామ్సన్‌ను మిడిల్ ఆర్డర్‌లో జట్టులో చేర్చుకోవచ్చు.

# రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్

భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించడానికి చాలా మంది ఆటగాళ్ళు తరచుగా ఇబ్బంది పడుతుంటారు. జట్టులో చోటు సంపాదించాలంటే, ఆటగాళ్ళు దేశీయ, ఐపీఎల్‌లో సత్తా చాటాల్సి ఉంటుంది. తద్వారా వారు భారత జట్టులో చోటు సంపాదించగలరు. ఇంతలో, ఓ ఆటగాడు దులీప్ ట్రోఫీ 2025లో తన అద్భుతమైన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దేశీయ క్రికెట్‌లో నిలకడగా రాణించినప్పటికీ, ఈ ఆటగాడు భారత జట్టులో చోటు సంపాదించలేకపోతున్నాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న 2025 దులీప్ ట్రోఫీ రెండవ సెమీఫైనల్లో వెస్ట్ జోన్ బ్యాట్స్‌మన్, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి తిరిగి తీసుకువచ్చి బలమైన స్థితికి తీసుకువచ్చాడు. అతని ఇన్నింగ్స్ వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి రక్షించి బలమైన స్థితిలో ఉంచడానికి పనిచేసింది. ఈ సమయంలో రుతురాజ్ గైక్వాడ్ బౌండరీల వర్షం కురిపించాడు. కానీ, చివరికి అతనికి మ్యాచ్ మధ్యలో ఊహించని సంఘటన చోటు చేసుకోవడంతో అతని హృదయాన్ని ముక్కలు చేసేసింది. దులీప్ ట్రోఫీ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో, వెస్ట్ జోన్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది.



అయితే, జట్టుకు చాలా చెడ్డ ఆరంభం లభించింది. ఓపెనర్లు త్వరగా పెవిలియన్‌కు తిరిగి వచ్చారు. జట్టు స్కోరు రెండు వికెట్లు కోల్పోయి 10 పరుగులు మాత్రమే అయింది. జట్టు ఇబ్బందుల్లో ఉన్నట్లు కనిపించింది. ఇటువంటి పరిస్థితిలో, రుతురాజ్ గైక్వాడ్ క్రీజులోకి అడుగుపెట్టి తన బాధ్యతను చాలా చక్కగా నిర్వర్తించాడు. అతను మొదట వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఆర్య దేశాయ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్వహించాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 82 పరుగుల ముఖ్యమైన భాగస్వామ్యం నెలకొల్పారు. దేశాయ్ 40 పరుగులు అందించగా, గైక్వాడ్ నిరంతరం పరుగులు చేస్తూ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. ఆ తర్వాత, గైక్వాడ్‌కు శ్రేయాస్ అయ్యర్ మద్దతు లభించింది. అయితే, అయ్యర్ ఎక్కువ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. 28 బంతుల్లో 25 పరుగులు చేసిన తర్వాత అవుట్ అయ్యాడు. కానీ ఈలోగా, గైక్వాడ్ పరుగులు సాధించే వేగాన్ని కొనసాగించి తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు.రుతురాజ్ గైక్వాడ్ చాలా సంయమనంతో బ్యాటింగ్ చేసి 131 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో నిరంతరం ఫోర్ల వర్షం కనిపించింది. సెంచరీ చేరుకునే సమయంలో అతను 16 ఫోర్లు కొట్టాడు. టీ సమయం వరకు, అతను అజేయంగా 121 పరుగులతో ఆడుతూ జట్టును బలమైన స్థితికి తీసుకెళ్లాడు.సెషన్ మారిన తర్వాత కూడా గైక్వాడ్ తన అద్భుతమైన ఆటను కొనసాగించాడు. స్ట్రైక్‌ను రొటేట్ చేస్తూ పెద్ద షాట్లు కూడా కొట్టాడు. చివరికి, అతను 206 బంతుల్లో 184 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సమయంలో, అతని బ్యాట్ నుంచి 25 ఫోర్లు, ఒక సిక్సర్ వచ్చాయి. అయితే, అతను డబుల్ సెంచరీకి చాలా దగ్గరగా ఆగిపోయాడు. కేవలం 16 పరుగుల దూరంలో ఉన్నాడు. అతన్ని సరాన్ష్ జైన్ అవుట్ చేశాడు. గైక్వాడ్ ఇన్నింగ్స్ కారణంగా, వెస్ట్ జోన్ పేలవమైన ఆరంభం ఉన్నప్పటికీ పెద్ద స్కోరు సాధించడానికి పునాది వేసింది. ప్రారంభ ఎదురుదెబ్బల తర్వాత అతని సహకారం నిర్ణయాత్మకంగా నిరూపితమైంది. అతను అవుట్ అయ్యే సమయానికి, వెస్ట్ జోన్ స్కోరు బలమైన స్థానానికి చేరుకుంది. ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. రుతురాజ్ గైక్వాడ్ ఈ ప్రదర్శన దేశీయ క్రికెట్‌లో అతని స్థిరత్వాన్ని చూపిస్తుంది. దీనికి ముందు కూడా, అతను పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో తన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో అతనికి ఎక్కువ అవకాశం లభించకపోయినా, దులీప్ ట్రోఫీలో ఈ ఇన్నింగ్స్ అతని ఫామ్, ఫిట్‌నెస్‌కు స్పష్టమైన సూచన.

## ప్రపంచకప్ 2027 నుంచి ఇంగ్లండ్ ఔట్..?

ఒకప్పుడు వన్డే క్రికెట్‌లో తిరుగులేని ఆధిపత్యం చూపించిన ఇంగ్లండ్ జట్టు ఇప్పుడు కష్టాల్లో పడింది. 2019లో వన్డే ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్, 2027లో జరగబోయే ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించలేని ప్రమాదంలో చిక్కుకుంది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో దారుణంగా పడిపోవడమే దీనికి ప్రధాన కారణం.2023లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ ప్రదర్శన అందరినీ నిరాశపరిచింది. ఆ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్, లీగ్ దశలోనే నిష్క్రమించింది. ఆ తర్వాత కూడా వన్డే క్రికెట్‌లో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయింది. దీని ఫలితంగా ఐసీసీ వార్షిక వన్డే ర్యాంకింగ్స్‌లో ఆ జట్టు ఎనిమిదో స్థానానికి పడిపోయింది. 2027 ప్రపంచకప్ ఆతిథ్య దేశాలైన దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆటోమేటిక్‌గా అర్హత సాధిస్తాయి. వాటితో పాటు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-8లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫై అవుతాయి. ప్రస్తుతం ఇంగ్లండ్ ఎనిమిదో స్థానంలో ఉన్నప్పటికీ, జింబాబ్వే, దక్షిణాఫ్రికాకు ఆతిథ్యం హెూదాలో స్థానం కల్పిస్తే, ఇంగ్లండ్ తొమ్మిదో స్థానానికి పడిపోతుంది. దీంతో నేరుగా ప్రపంచకప్‌కు అర్హత లభించదు.ఇంగ్లండ్ ఆటగాళ్లు టెస్టు, టీ20 ఫార్మాట్‌లకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని, వన్డే క్రికెట్‌పై దృష్టి పెట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఒక సంవత్సరంలో ఇంగ్లండ్ కేవలం మూడు వన్డేలు మాత్రమే గెలిచి, పేలవమైన గెలుపు/ఓటమి నిష్పత్తిని నమోదు చేసుకుంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, ఇంగ్లండ్ 2027 ప్రపంచకప్‌లో చోటు కోసం క్వాలిఫయర్స్ ఆడాల్సి వస్తుంది.ప్రపంచ క్రికెట్‌లో ఒకప్పుడు నెంబర్ వన్ జట్టుగా వెలిగిన ఇంగ్లండ్ ఇప్పుడు ఎదుర్కొంటున్న ఈ సంక్షోభం, అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.



# చరిత్ర సృష్టించిన సబలెంకా

## ఫైనల్‌కు దూసుకెళ్లిన అరీనా సబలెంకా

ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్‌లో టాప్ సీడ్ బెలారస్ బ్యూటీ అరీనా సబలెంకా ఫైనల్‌కు దూసుకెళ్లింది. భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున జరిగిన మహిళల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో టాప్ సీడ్ అరీనా సబలెంకా 4-6, 6-3, 6-4 తేడాతో నాలుగో సీడ్ జెస్సికా పెగులాను ఓడించింది. ఈ గెలుపుతో వరుసగా మూడు సార్లు యూఎస్ ఓపెన్ ఫైనల్ చేరిన ప్లేయర్‌గా సబలెంకా రికార్డ్ నమోదు చేసింది. 2023, 2024తో పాటు తాజా ఎడిషన్‌లోనూ సబలెంకా ఫైనల్ చేరింది. గతేడాది జరిగిన ఫైనల్లోనూ పెగులాను సబలెంకా చిత్తు చేసింది. మరోసారి పెగులాపై పై చేయి సాధించింది. ఫైనల్లో విజయం సాధిస్తే యూఎస్ ఓపెన్‌లో హ్యాట్రిక్ టైటిల్స్ గెలిచిన రెండో ప్లేయర్‌గా నిలుస్తుంది. 2012-2014 మధ్య అమెరికా స్టార్ సెరెనా విలియమ్స్ వరుసగా మూడు టైటిళ్లు గెలిచింది.పెగులాతో 2 గంటల 40 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో సబలెంకా తొలి సెట్‌ను కోల్పోయింది. ఈ సెట్‌లో సబలెంకా అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. రెండో సెట్‌లో పుంజుకున్న ఈ వరల్డ్ నెంబర్ 1 ప్లేయర్..తనకే సాధ్యమైన పవర్‌ఫుల్ గేమ్‌తో పెగులాను ఒత్తిడిలోకి నెట్టింది. చివరి వరకు ఆధిక్యం కాపాడుకొని సెట్‌ను సొంతం చేసుకుంది. ఆఖరి సెట్‌లో బ్రేక్ పాయింట్స్ సాధించిన సబలెంకా సునాయస విజయాన్నందుకొని ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో సబలెంకా 8 ఏస్‌లతో పాటు 43 విన్నర్లు కొట్టగా.. నాలుగు డబుల్ ఫాల్ట్స్ చేసింది. 7 బ్రేక్ పాయింట్స్ అవకాశాలు రాగా.. మూడింటిని ఖాతాలో వేసుకుంది. మరోవైపు పెగులా 3 ఏస్‌లతో పాటు 21 విన్నర్లు కొట్టింది. 4 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 32 అనవసర తప్పిదాలతో




మూల్యం చెల్లించుకుంది. 7 బ్రేక్ పాయింట్స్ అవకాశాల్లో రెండింటిని మాత్రమే సొంతం చేసుకుంది. సబలెంకా మొత్తం 90 పాయింట్స్ రాబట్టగా.. పెగులా 88 పాయింట్స్‌కే పరిమితమైంది. సబలెంకా 16 గేమ్స్ గెలిస్తే.. పెగులా 13 గేమ్స్ గెలిచింది. ఆదివారం జరిగే ఫైనల్లో సబలెంకా.. అమెరికా స్టార్ అమాండా అనిసిమోవాతో తలపడనుంది.




# ఫుల్ జోష్‌లో మన శంకర వరప్రసాద్ గారు

## తాజా షూటింగ్ షెడ్యూల్ విడుదల

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్రకథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. చిరుతో పాటు– ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌తో ఉంది. తాజా అప్‌డేట్‌ను చిత్రబృందం షేర్ చేసింది. కొత్త షెడ్యూల్‌కు సంబంధించిన వివరాలను పంచుకుంది. ఇప్పటికే ఈ సినిమా కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో షెడ్యూల్‌ను ప్రారంభించారు. నేటి నుంచి సెప్టెంబర్ 19 దాకా చిత్రీకరణ జరగనుంది. ఇందులో రెండు పాటలు చిత్రీకరించనున్నట్లు– టీమ్ తెలిపింది. ఇవి కొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని పేర్కొంది. సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు– టీమ్ తెలిపింది. వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. తాజాగా సాహు గారపాటి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అక్టోబర్ 5 నుంచి నిర్వహించనున్న మరో షెడ్యూల్‌లో వెంకటేశ్ భాగం కానున్నట్లు– తెలిపారు ఇక వచ్చే ఏడాది చిరంజీవి వరుసగా రెండు సినిమాలతో అలరించనున్నారు. ఏడాది ప్రారంభంలో సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్ గారు'తో సందడి చేసేందుకు సిద్ధమవుతుండగా.. వేసవిలో 'విశ్వంభర'తో పలకరించనున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా 'విశ్వంభర' ముస్తాబవుతోంది. ఇందులో వీఎఫ్‌ఎక్స్‌కు అధిక ప్రాధ్యానత ఉండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో 5 శాతం మాత్రమే వీఎఫ్‌ఎక్స్ ఉపయోగించారు. 'విశ్వంభర'లో చిరు సరసన త్రిష కనిపించనుండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో నయనతార నటిస్తున్నారు. ఈ రెండు సినిమాల ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో వీటిపై అంచనాలు నెలకొన్నాయి.




## డిసెంబర్‌లో విడుదలకు సిద్ధంగా

# అఖండ-2

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'అఖండ 2' విడుదలపై అభిమానుల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో విజయం సాధించిన 'అఖండ' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా, తొలుత సెప్టెంబర్ 25న రిలీజ్ అవుతుందన్న ప్రకటన వచ్చినా, తర్వాత రిలీజ్ వాయిదా పడింది.తాజాగా ఓ పబ్లిక్ ఈవెంట్‌లో పాల్గొన్న బాలకృష్ణ, 'అఖండ 2' రిలీజ్‌పై స్పందించారు. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో సినిమా థియేటర్లలోకి వస్తుందని తెలిపారు. అయితే ఖచ్చితమైన విడుదల తేదీని మాత్రం వెల్లడించలేదు. ఫ్యాన్స్ అంచనాల ప్రకారం, డిసెంబర్ 5 శుక్రవారం కావడంతో అదే రోజు రిలీజ్ అయ్యే అవకాశముంది. కానీ సినిమా మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఇప్పటికే బాలకృష్ణ తన డబ్బింగ్ పార్ట్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్పీడ్‌లో సాగుతున్నాయి. ముఖ్యంగా వీఎఫ్‌ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటంతో, సినిమాకు కావాల్సిన మాస్ విజువల్ ఎఫెక్ట్ డెలివర్ చేయాలంటే మరికొంత సమయం అవసరం కావడంతోనే రిలీజ్ వాయిదా వేశామని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాలో బాలయ్య సరసన సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. విలన్ పాత్రలో ఆది పినిశెట్టి కనిపించనున్నారు. మాస్, ఆధ్యాత్మికత, సామాజిక అంశాలు, యువతకి సందేశం ఇలా విభిన్న అంశాలను మిళితం చేస్తూ బోయపాటి శ్రీను ఈ సినిమాను భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు- సమాచారం. తమన్ సంగీతం, పవర్‌ఫుల్ డైలాగ్స్, భారీ యాక్షన్ సన్నివేశాలు అభిమానులకు మాస్ ఫెస్టివల్‌ను తలపించేలా ఉంటాయని టాక్. రిలీజ్‌కు ముందే ఈ సినిమా డిజిటల్ హక్కులు భారీ ధరకు అమ్ముడయ్యాయని సమాచారం. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం, ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జియో హాట్‌స్టార్', రూ.85 కోట్లు- చెల్లించి డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకుంది. సింహ, లెజెండ్, అఖండ వంటి హిట్ చిత్రాల తర్వాత బాలయ్య - బోయపాటి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో విశ్వాసం మరో లెవెల్‌కి చేరింది. ఇప్పుడు అదే జోడీ నుంచి వస్తున్న 'అఖండ 2' మరింత భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది.

# హాస్యాన్ని పండిస్తూ సాగే ప్రేమ కథ

## కొత్త తరహాలో.. లిటిల్ హార్ట్స్

ఈటీవీ విన్ ప్రొడక్షన్ నుంచి వస్తున్న మొట్ట మొదటి థియేట్రికల్ సినిమా 'లిటిల్ హార్ట్స్'. '90స్ మిడిల్‌క్లాస్ బయోపిక్'తో యువతకు చేరువైన మౌళి తనూజ్ ఇందులో కథానాయకుడిగా నటించగా, ఆ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు ఆదిత్య హసన్ దీనికి నిర్మాత కావడం విశేషం. అఖిల్ (మౌళి తనూజ్) చదువుల్లో అంతంత మాత్రమే. అందుకే ఎంసెట్‌లో ర్యాంక్ రాదు. పేమెంట్ సీట్‌తో ఏదో ఒక కాలేజీలో ఇంజినీరింగ్ చేరాలనుకుంటాడు. కానీ, తండ్రి గోపాలరావు (రాజీవ్ కనకాల) మాత్రం లాంగ్ టర్మ్ కోచింగ్‌కి పంపిస్తాడు. కాత్యాయని (శివానీ నాగారం)ది కూడా అదే కథే. ఆమె తల్లిదండ్రులిద్దరూ డాక్టర్లే. తమ కూతురిని కూడా డాక్టర్‌గా చూడాలనేది వాళ్ల లక్ష్యం. అందుకే కాత్యాయని కూడా ఇంటర్




తర్వాత లాంగ్‌టర్మ్ కోచింగ్‌లో చేరుతుంది. అక్కడే అఖిల్, కాత్యాయని పరిచయమవుతారు. ఆ పరిచయం ప్రేమకు దారితీస్తుంది. అఖిల్ తన మనసులో మాటని బయట పెడతాడు. అప్పుడు కాత్యాయని తనకు సంబంధించిన ఓ విషయాన్ని బయట పెడుతుంది. దాంతో ఈ జంట ప్రేమకథలో ఓ పెద్ద మలుపు తీసుకుంటుంది. స్కూల్ డేస్‌లోనూ... కాలేజీలోనూ మొగ్గ తొడిగిన ప్రేమకథలతో తరచూ సినిమాలు వస్తూనే ఉంటాయి. క్యాంపస్ స్టోరీలుగా, రొమాంటిక్ కామెడీ కథలుగా అవి తెలుగు ప్రేక్షకులకు సుపరిచితం. వాటికి భిన్నంగా కోచింగ్ సెంటర్ నేపథ్యంలో సాగే ప్రేమకథతో ఈ చిత్రం రూపొందింది. ట్రైలర్‌లో చెప్పినట్టే అంతగా చదువు అబ్బని ఓ అబ్బాయి, అమ్మాయి చుట్టూ తిరిగే కథ ఇది. చాలా సింపుల్‌గానే ఉంటుంది. కానీ, కావల్సినంత ఫన్‌ని పండిస్తుంది. యువతరం నేపథ్యంలో సాగే ఇలాంటి సరదా సరదా సినిమాలు ఈ మధ్య కాలంలో రాలేదు. హీరోకి ముందే ఓ ప్రేమకథ ఉన్నా... హీరోయిన్‌కి దగ్గరయ్యేందుకు అతను చేసే ప్రయత్నాలే ప్రధానంగా ప్రథమార్ధం సాగుతుంది. తన కొడుకు గురించి ఐఐటీ–, ఎన్‌ఐటీ– అంటూ పెద్ద పెద్ద కలలు కని, నిరాశచెందే ఓ ఫస్ట్రేటెడ్ తండ్రిగా రాజీవ్ కనకాల.. అంతే ఫస్ట్రేషన్‌తో కనిపించే హీరో ఫ్రెండ్ మధు (జయకృష్ణ) చేసే సందడి ప్రథమార్ధానికి హైలైట్. కాత్యాయని పాట చుట్టూ అల్లిన సన్నివేశాలు ద్వితీయార్ధానికి మరింత బలాన్ని ఇచ్చాయి. రచనలో ఉన్న బలం అది. హీరోయిన్ ఇంట్లో సన్నివేశాలు, హీరో తమ్ముడు చేసే అల్లరి, బాహుబలి రిజల్ట్‌ని హీరోహీరోయిన్ల ప్రేమకథతో ముడిపెడుతూ సినిమాని నడిపించిన తీరు... ఇలా ప్రతి ప్రయత్నం, ప్రతి పాత్ర నవ్వులు పంచేదే. ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన హాస్యం ఈ సినిమాకి కలిసొచ్చే మరో అంశం.

# శివ కార్తికేయన్ లాంటి మాస్ హీరోతో 'మదరాసి' కథ చెబితే ఎక్కువ రీచ్ అవుతుంది

## మూవీలో ఫైట్స్ అబ్బుర పరిచేలా ఉంటాయి – దర్శకుడు ఏఆర్ మురుగదాస్

శివ కార్తికేయన్, రుక్మిణి వసంత్, విద్యుత్ జమ్వాల్ ప్రధాన పాత్రలో ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించిన చిత్రం 'మదరాసి'. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతాన్ని అందించారు. ఈ మూవీని సెప్టెంబర్ 5న విడుదల చేయబోతోన్నారు. తెలుగులో ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ మూవీస్ బ్యానర్ మీద భారీ ఎత్తున రిలీజ్ చేయనున్నారు. ఈ క్రమంలో దర్శకుడు మురుగదాస్ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే..

**సెప్టెంబర్ 5న 'మదరాసి' చిత్రం రాబోతోంది? డైరెక్టర్‌గా మీకు ఎలా అనిపిస్తోంది?**

నేను ప్రతీ సినిమాను మొదటి సినిమాగానే భావిస్తాను. 'మదరాసి' విషయంలోనూ అలాంటి ఫీలింగ్‌తోనే ఉన్నాను. డిఫరెంట్ కథతో అందరి ముందుకు రాబోతోన్నాను. ఈ మూవీ అందరినీ ఆకట్టుకుంటుందనే కాన్ఫిడెంట్‌తో ఉన్నాను.

**'మదరాసి' టైటిల్ పెట్టడానికి గల కారణం ఏంటి?**

మామూలుగా మన దక్షిణాది వారిని ఉత్తరాదిలో మదరాసి అని పిలుస్తుంటారు. ఈ చిత్రం ఎక్కువగా విలన్ పాయింట్ ఆఫ్ వ్యూలో సాగుతుంది. విలన్ ఈ మూవీలోని హీరోని మదరాసి అని పిలుస్తుంటాడు. అందుకే టైటిల్ కూడా 'మదరాసి' అని పెట్టాను.

**'మదరాసి' టైటిల్‌ను ఇతర ప్రాంతాల వారు రిసీవ్ చేసుకుంటారని భావిస్తున్నారా?**

'మదరాసి' కథ మొత్తంగా తమిళనాడు నేపథ్యంలో సాగుతుంది. అందుకే టైటిల్ అలా పెట్టాం. నేను బెంగళూరులో కథ జరుగుతుంటే 'మదరాసి' అని టైటిల్‌ను పెట్టలేను కదా. ఇందులోని కంటెంట్, కథ అన్ని ప్రాంతాలకు కనెక్ట్ అవుతుంది.

**'మదరాసి'లో కథ ఎలా ఉండబోతోంది?**

వెస్ట్రన్ కంట్రీస్‌లో ఆల్రెడీ ఉన్న సమస్యలు, మన దేశంలోకి వస్తున్న ఇలాంటి ఓ కొత్త సమస్యను బేస్ చేసుకుని ఈ 'మదరాసి' కథను రాసుకున్నాను. ఇందులోని సబ్జెక్ట్ చాలా డిఫరెంట్‌గా, కొత్తగా ఉంటుంది. అందరూ తెలుసుకోవాల్సిన పాయింట్ అనుకుని.. ఈ 'మదరాసి' మూవీని తెరకెక్కించాను.

**'మదరాసి' కోసం శివ కార్తికేయన్‌ను ఎందుకు అప్రోచ్ అయ్యారు?**

'మదరాసి' చిత్రంలో హీరో పాత్ర చాలా డిఫరెంట్‌గా, కొత్తగా ఉంటుంది. శివ కార్తికేయన్‌కు ఈ కథ చెప్పిన వెంటనే నచ్చడం, వెంటనే ఓకే చెప్పడం జరిగిపోయింది. ప్రస్తుతం శివ కార్తికేయన్‌కు మాస్‌లో మంచి ఇమేజ్ పెరిగింది. అలాంటి మాస్ హీరోతో నేను చెప్పాలనుకున్న ఈ పాయింట్‌ను చెబితే ఎక్కువ రీచ్ అవుతుంది.

**'మదరాసి' లో రుక్మిణి వసంత్ పాత్ర ఎలా ఉంటుంది?**

'మదరాసి' చిత్రంలో రుక్మిణి వసంత్ పాత్ర చాలా రియలిస్టిక్‌గా ఉంటుంది. అందరికి రిలేటే అయ్యే కారెక్టర్‌ను ఆమె చేశారు. ప్రస్తుతం రుక్మిణి వసంత్ గారు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయారు.

**విద్యుత్ జమ్వాల్ ప్రస్తుతం హీరోగా చేస్తున్నారు. మీరు మళ్లీ విలన్ పాత్రకి ఎలా ఒప్పించారు?**

'తుపాకి' కథను విద్యుత్ జమ్వాల్‌కి చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్ అయి ఒప్పుకున్నారు. ప్రస్తుతం ఆయన హీరోగా సినిమాలు చేస్తున్నారు. హాలీవుడ్ ప్రాజెక్ట్‌ని కూడా ఆయన చేస్తున్నారు. ఈ 'మదరాసి' కథను ఆయనకు చెప్పిన వెంటనే చాలా నచ్చడంతో విలన్‌గా చేసేందుకు ఒప్పుకున్నారు.

**మీ చిత్రాల్లో యాక్షన్ సీక్వెన్స్ అద్భుతంగా ఉంటాయి. మరి 'మదరాసి'లో ఎలా ఉండబోతోన్నాయి?**

'మదరాసి'లో యాక్షన్ సీక్వెన్స్ అద్భుతంగా వచ్చాయి. మరీ ముఖ్యంగా సెకండాఫ్‌లో వచ్చే పోరాట సన్నివేశాలు అదిరిపోతాయి. హీరో, విలన్ మధ్య వచ్చే యాక్షన్ ఘట్టాలు ఆడియెన్స్‌ను అబ్బురపరుస్తాయి.

**'మదరాసి'లో అనిరుధ్ మ్యూజిక్ ఎలా ఉండబోతోంది?**

ప్రస్తుతం అనిరుధ్ మ్యూజిక్‌కు బ్రాండ్‌గా ఉన్నారు. ఇంత వరకు మ్యూజిక్ అంటే.. పాటలు, లిరిక్స్ అనుకునేవారు. కానీ అనిరుధ్ మాత్రం బీజీఎంతో దేశాన్ని ఊపేస్తున్నారు. ఈ చిత్రంలో అనిరుధ్ అద్భుతమైన మ్యూజిక్, ఆర్ఆర్ ఇచ్చారు. నేను చేసిన సీన్లను అనిరుధ్ తన ఆర్ఆర్‌తో నెక్ట్స్ లెవెల్‌కు తీసుకు వెళ్లారు. మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా అనిరుధ్ ఆర్ఆర్ ఇచ్చారు. అనిరుధ్ ఇంకా ఎంతో ఎత్తుకు వెళ్తారు. మ్యూజిక్ వరల్డ్‌లో ఇంకా గొప్ప స్థాయిని చేరుకుంటున్నారు.

**'మదరాసి' విషయంలో నిర్మాత సపోర్ట్ ఎలా ఉంది?**

శ్రీ లక్ష్మీ మూవీస్, ఎన్వీ ప్రసాద్ గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. ఆయన ఈ మూవీ కోసం ఎంతో ఖర్చు పెట్టారు. అనుకున్న అవుట్ పుట్ వచ్చే వరకు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా మూవీని నిర్మించారు.

**మీకు ఐదేళ్ల గ్యాప్ ఎందుకు వచ్చింది?**

ఈ ఐదేళ్లలో నేను ఎప్పుడూ ఖాళీగా ఉండలేదు. మధ్యలో ఓ యానిమేషన్ ప్రాజెక్ట్ కోసం చాలా పని చేశాను. కానీ చివరకు అది మెటీరియలైజ్ అవ్వలేదు. టెక్నీషియన్‌గా నేను ఎప్పుడూ ఖాళీగా అయితే లేను. ఆ ప్రాజెక్ట్ వల్లే చాలా టైం వృథా అయింది. అందుకే ఈ గ్యాప్ వచ్చింది.

**మన సౌత్ ఇండియన్ సినిమా ఇప్పుడు పాన్ ఇండియా రేంజ్‌లో సత్తా చాటుతోంది కదా?**


సౌత్‌లో మన ఆడియెన్స్ సినిమాని ఎక్కువగా ప్రేమిస్తారు. సినీ లవర్స్ మన దగ్గరే ఎక్కువగా ఉంటారు. ఓ నలుగురు కలిస్తే కచ్చితంగా సినిమా గురించి మాట్లాడుకుంటారు. మన దగ్గర ప్రస్తుతం ప్రపంచస్థాయి కంటెంట్ వస్తోంది. మన ఇండియన్ మూవీ ఇండస్ట్రీ ప్రపంచ వ్యాప్తంగా సత్తా చాటుతోంది.

**మీ ప్రొడక్షన్ కంపెనీలో నెక్ట్స్ మూవీ ఎప్పుడు రాబోతోంది?**

చాలా కథలు వింటున్నాను. అందులో కొన్ని ఫైనలైజ్ చేశాం. కానీ వాటి గురించి ఇప్పుడే ఏమీ చెప్పలేను. త్వరలోనే మా ప్రొడక్షన్ కంపెనీ నుంచి పట్టాలెక్కే చిత్రాల గురించి అప్డేట్ ఇస్తాను.

**దర్శకుడిగా నెక్ట్స్ ప్రాజెక్ట్ గురించి చెప్పండి?**

ప్రస్తుతానికి నా వద్ద చాలా ఐడియాలు, కాన్సెప్ట్‌లు ఉన్నాయి. కానీ పర్టిక్యులర్‌గా ఈ మూవీ అని ఏమీ అనుకోలేదు. స్క్రిప్ట్ ఫైనలైజ్ అయ్యాక నెక్ట్స్ ప్రాజెక్ట్ గురించి చెబుతాను.



# పుష్ప తరహాలో గంజాయి స్మగ్లింగ్

## అనుష్క నటించి మెప్పించిన ఘాటి

సున్నితమైన కథలతో సినీప్రియుల్ని అలరించే దర్శకుడు క్రిష్ జాగర్లమూడి. అనుష్కను యాక్షన్ కోణంలో చూపిస్తూ 'ఘాటి' సినిమాని




తీసుకొచ్చారు. ఆంధ్రా–ఒడిశా సరిహద్దుల్లోని తూర్పు కనుమల్లో జరిగే కథ ఇది. అక్కడి ఎత్తయిన పర్వతాల మధ్య ఓ కొండ నీడ మరో కొండపై పడే చోట నాలుగు రకాల గంజాయిలు పెరుగుతాయి. వాటిలో అత్యంత నాణ్యమైనది, ఖరీదైనది శీలావతి రకం. ఆ కనుమల్లో పండే ఈ గంజాయి పంటపై పూర్తి ఆధిపత్యం కాష్టాల నాయుడు (రవీంద్ర విజయ్), కుందుల నాయుడు (చైతన్య రావు) సోదరులదే. కనుమల్లో పండే గంజాయి పంటను ఘాటీ తెగ కూలీలు పోలీసుల కంట పడకుండా అక్రమంగా నాయుడు సోదరుల అడ్డాకు చేరవేస్తే.. దాన్ని వాళ్లు తమ బాస్ మహావీర్ (జిషు సేన్ గుప్తా)కు పంపుతారు. అతని కార్టెల్ దాన్ని దేశ విదేశాలకు అక్రమ మార్గాల్లో ఎగుమతి చేసి సొమ్ము చేసుకోవడం పరిపాటి. అయితే ప్రాణాలకు తెగించి గంజాయిని అక్రమ రవాణా చేసే ఘాటీలకు కష్టానికి తగ్గ ఫలితం, గౌరవం దక్కకపోవడంతో ఆ తెగకు చెందిన దేశీరాజు (విక్రమ్ ప్రభు) ఓ ఆలోచన చేస్తాడు. తన మరదలు శీలావతి (అను)తో పాటు– తోటి ఘాటీలతో కలిసి ఓ కొత్త దందాకు తెర లేపుతాడు. గంజాయిని ద్రవరూపంలోకి మార్చి దేశ విదేశాలకు ఎగుమతి చేయడం మొదలు పెడతారు. అయితే ఈ విషయం నాయుడు సోదరులకు తెలియడంతో ఘాటీలను అంతమొందించేందుకు సిద్ధమవుతారు. ఈ క్రమంలో శీలావతికి జరిగిన అన్యాయమేంటి? నాయుడు సోదరులతో ఆమె ఎలాంటి యుద్ధం చేసిందన్నదే సినిమా కథ. ఇది గంజాయి అక్రమ రవాణా నేపథ్యంలో సాగే కథగా కనిపించినప్పటికీ.. ప్రధానంగా ఇదొక ప్రతీకార కథ. . నిజానికి ఈ కథ.. దీంట్లోని స్మగ్లింగ్ నేపథ్యాన్ని చూస్తే 'పుష్ప' ఛాయల్లో నుంచి వచ్చిన సినిమాలాగే అనిపిస్తుంది. అయితే అందులో హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ తన సామ్రాజ్యాన్ని అంతకంతకూ విస్తరించుకుంటూ వెళ్లే ప్రయత్నం చేయగా.. ఇందులో కథానాయిక గంజాయి స్మగ్లింగ్ వల్ల జరుగుతున్న అనర్థాల్ని, దారుణాల్ని చూసి ఆ స్మగ్లింగ్‌నే ఆపి తమ తెగతో పాటు ఎంతో మంది ప్రజల్ని కాపాడేందుకు నడుం బిగిస్తుంది.తూర్పు కనుమలు.. అక్కడి కొండల మధ్య సాగే గంజాయి అక్రమ సాగు.. దాన్ని దందాగా చేసుకుని బతికే నాయుడు సోదరులు.. అతనిపైనున్న కార్పొరేట్ ముఠాను చూపిస్తూ కథను ప్రారంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత ఘాటి తెగను తెరపైకి తెచ్చి వాళ్ల నేపథ్యాన్ని.. గంజాయి స్మగ్లింగ్‌లో వాళ్ల శక్తి సామర్థ్యాల్ని పరిచయం చేశారు. ప్రథమార్ధమంతా ఓ సామాన్య మహిళగా కనిపించిన కథానాయిక పాత్ర.. ద్వితీయార్ధంలో ఆరంభం నుంచే అమ్మోరులా విజృంభించడం ప్రేక్షకుల్లో ఓ జోష్‌ను నింపుతుంది. ఈ క్రమంలో గుహలో నాయుడు ముఠాతో జరిగే యాక్షన్ సీక్వెన్స్, బస్సులో పోలీసు తల తెగ నరికే ఎపిసోడ్ రోమాంచితంగా ఉంటాయి. శీలావతిగా పూర్తి రా అండ్ రస్టిక్ లుక్‌లో అనుష్క ఆకట్టుకుంది. ఆమె ఇంత వరకూ ఈ తరహా పాత్రలో కనిపించలేదు. యాక్షన్ సన్నివేశాల్లోనూ అదరగొట్టింది. విద్యాసాగర్ పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి బలాన్నిచ్చాయి. తూర్పు కనుమల అందాల్ని మనోజ్ తన కెమెరాతో చక్కగా ఒడిసిపట్టారు.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756